వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 25, జూన్, 2023 16 పేజీలు



## జగన్నథరథయాత్రకు మంత్రికి ఆహ్వానం



16లో..

### ఎమ్మెల్యే రాజయ్యపై సర్పంచ్ నవ్య ఆరోపణలు

## సుమోటోగా తీసుకున్న మహిళా కమిషన్





### ఆధారాలు ఇవ్వాలని పోలీసులకు నోటీసులు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై జానకీపురం మహిళా సర్పంచ్ నవ్య చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు పెనుసంచలనంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై రాజయ్య స్పందించి ఇవన్నీ తప్పుడు ఆరోపణలు అని... తనపై కుట్ర జరుగుతోందని అంటూ వివరణ కూడా ఇచ్చారు. ఆ తరువాత రాజయ్య నవ్యకు క్షమాపణ చెప్పారని... తానుకూడా క్షమించానని చెప్పారు నవ్య. ఈ క్రమంలో మరోసారి నవ్య ఎమ్మెల్యే రాజయ్యపై మరోసారి ఆరోపణలు చేశారు. దీనిపై నవ్య తన భర్త ఎమ్మెల్యే రాజయ్య ట్రాప్‌లోపడి తనను సంతకం పెట్టమంటు ఒత్తిడి తెస్తున్నాడంటు భర్తపైనే ఆరోపణలు చేశారు.

2లో..



2 లో..

## అందమైన పట్టణం అంటే ఇదేనా?

చిన్నవానకే చెరువును తలపిస్తున్న మాదన్నపేట రోడ్డు

రూపాయలు 50 కోట్ల అభివృద్ధి నిధులు యాడబాయే..!

పైప్‌లైన్ల పేరుతో ధ్వంసం అవుతున్న రోడ్లు

నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త

తాను ఎమ్మెల్యే అయితే నర్సంపేట పట్టణాన్ని అందమైన పట్టణంగా(స్మార్ట్ సిటీ) తీర్చిదిద్దుతానని కలలు కన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆ కలలు ఏడపోయాయో గాని నర్సంపేట పట్టణంలో ఎటు చూసినా రోడ్ల సమస్యలు విలయతాండం చేస్తున్నాయి. ఎమ్మెల్యే కాకముందు పట్టణంలోని ప్రధానమైన ప్రదేశాలను అభివృద్ధి చేసి చూపిస్తానని అందమైన ఫోటోలతో బ్రోచర్లు తయారు చేసి విడుదల చేశారు. పిలిచిన అనంతరం పట్టణంలో ప్రధాన రహదారులు అభివృద్ధి చెందాయే తప్పా 24 వార్డులలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది.

## కలకలం రేపిన మరో మెడికో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

### ఆత్మహత్య యత్నం కాదంటున్న అధికారులు



2లో..

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మెడికో విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య సంఘటన మరువ ముందే జిల్లాలో మరో మెడికో ఆత్మహత్యయత్నానికి పాల్పడటం కలకలం రేపుతోంది. కేఎంసీలో పీజీ సెంకండ్ఇయర్ చదువుతున్న తాన్య తలనొప్పి తాళలేక మోతాదుకు మించి నిద్రమాత్రలు మింగి బలవన్మరణానికి యత్నించింది. వెంటనే విద్యార్థినిని ఎంజిఎంకు తరలించగా వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇప్పటికే సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులతో మెడికో ప్రీతి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆ ఘటన మరువక ముందే మరో విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించడం తీవ్ర సంచలనం రేపుతోంది.

## ప్రాణం తీసిన ఆన్‌లైన్ గేమ్

### తండ్రి మందలించాడని కుమారుడు ఆత్మహత్య



2లో..

నెక్కొండ, జూన్ 24, ప్రభాతవార్త

తండ్రి మందలించాడని కుమారుడు మృతిచెందిన సంఘటన మండలంలోని వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాషబోయిన కమలాకర్ అనే వ్యక్తి తన కొడుకు అయిన బాషబోయిన ఉదయ్(20) ఆన్లైన్ గేములు ఆడి తన ఖాతాలో నుంచి 46వేలు పోగొట్టుకోగా

శ్రీ ఆంజనేయ ఎంటర్ ప్రైజెస్
ఎస్.ఎం.ఆర్ వినయ్ సిటీ,
ఆపోజిట్ నరేన్ గార్డెన్, మియాపూర్
అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ
సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న
వార్త 27వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి హార్ధిక
శుభాకాంక్షలు
ప్రొ॥ పరాంకుశం నరేందర్ - అలేఖ్య



# ఎమ్మెల్యే రాజయ్యపై సర్పంచ్ నవ్య ఆరోపణలు సుమోటోగా తీసుకున్న మహిళా కమిషన్!

(మొదటి పేజీ తరువాయి..)

మీరు ఆర్థికంగా దెబ్బతిని ఉన్నారని, గ్రామ అభివృద్ధికోసం రూ.25లక్షలు ఇస్తున్నానని వ్యక్తిగతంగా మరో రూ.25లక్షలు ఇస్తానని దానికోసం తనను సంతకం పెట్టాలని తన భర్తతోనే చెప్పించారని నవ్య ఆరోపించారు. ఇలా రాజయ్య ట్రాప్‌లో పడ్డ తన భర్త పాతికలక్షలకోసం ఆశపడుతున్నాడని, ఆ డబ్బులు తీసుకుని సర్పంచ్‌గా తనను సంతకం పెట్టమని వేధిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పుడు రూ.పాతికలక్షలు తీసుకుని సంతకం పెట్టమని ఒత్తిడి చేస్తున్న తన భర్త రేపు మరికొంత డబ్బు తీసుకుని తనను చంపమంటే చంపేస్తాడు కదా అంటూ నవ్య ఆవేదన వ్యక్తంచేశారు.

**-చెప్పినట్లు వినాలని బెదిరిస్తున్నారు..: నవ్యసంచలన ఆరోపణలు**

తాను ఎమ్మెల్యే రాజయ్య ఇచ్చిన రూ.25లక్షలు తీసుకున్నానని.. అందరూ అడుగుతున్నారని కానీ నేను ఒక్కపైసా కూడా ముట్టుకోలేదని కానీ అందరు ఇలా అడుగుతుంటే భరించలేకపోతున్నానంటు కన్నీరుపెట్టుకున్నారు. తనకు అండగా ఉండాల్సిన తన భర్త కూడా రాజయ్యట్రాప్‌లో పడి తనను వేధిస్తున్నాడని... తనకు ప్రాణహాని ఉందంటు నవ్య వాపోయారు. ఇక ఈ వేధింపులను తన భర్త చేసే ఒత్తిడిని భరించలేనంటు నవ్య ఎమ్మెల్యే రాజయ్యపై, తన భర్తపై, అదేవిధగా ఎమ్మెల్యే చెప్పినట్లుగా వినాలని తనపై ఒత్తిడి తీసుకవస్తున్న మరో మహిళా నేతపైన పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటు తెలిపారు. ఈ క్రమంలో సర్పంచ్ నవ్య చేసిన ఆరోపణలను మహిళ కమిషన్ సుమోటోగా తీసుకుంది. నవ్య ఆరోపణలపై నిజానిజాలను విచారించాలని పోలీసులను ఆదేశించింది. దీంతో పోలీసులు నవ్య కేసును సీరియస్‌గా తీసుకున్నట్లు నవ్య కుటుంబానికి నోటీసులు జారీ చేశారు. ఎమ్మెల్యే రాజయ్య లైంగికంగా వేధిస్తున్నట్లుగా ఆధారాలు సమర్పించాలని నోటీసులు ఇచ్చారు.

# కలకలం రేపిన మరో మెడికో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం




(మొదటి పేజీ తరువాయి..)

ఈ ఘటనపై కేఎంసీ ప్రిన్సిపాల్ మోహన్‌దాస్ మాట్లాడుతూ మెడికో విద్యార్థినిది ఆత్మహత్యా యత్నం కాదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థిని లాస్య చాలా కాలంగా మైగ్రేన్‌తో బాదపడుతున్నారని దానికి సంబందించి మెడిసిన్ వాడుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శనివారం ఉదయం మేగ్రేన్‌కు సంబంధించిన మెడిసిన్‌ను రెండు సార్లు వేసుకోవడంతో తోటి స్నేహితులు ఆస్పతిక్రి తీసుకొచ్చినట్లు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం విద్యార్థిని లాస్య ఆరోగ్య పరిస్థితి బాగుందని తెలిపారు. సీనియర్ విద్యార్థులు వేధింపులు ఏమి లేవని మోహన్‌దాస్ చెప్పుకొచ్చారు. ఈ ఘటనకు సంబంధించి ఎంజిఎం సూపరిండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మైగ్రేన్ వల్ల మెడిసిన్ వేసుకున్నట్లు మెడికో తెలిపారని, విద్యార్థిని పరిస్థితి బాగుందని తెలిపారు. కేవలం అబ్జర్వేషన్ కోసమే ఆసుపత్రిలో ఉంచినట్లు తెలిపారు.

# అందమైన పట్టణం అంటే ఇదేనా?

(మొదటి పేజీ తరువాయి..)

2018 డిసెంబర్ వరకే పూర్తికావాల్సిన మిషన్‌భగీరథ పనులు ఇంకా పట్టణంలో కొనసాగుతూనే ఉన్నాయి. ఒక పక్క భగీరథ పైప్‌లైన్ కోసం తవ్వకాలు, మరోపక్క గ్యాస్ పైప్‌లైన్ల కోసం అనునిత్యం రోడ్లను విధ్వంసం చేస్తున్నారే తప్పా పనులు పూర్తయిన దాఖలాలు లేవు. ఏ వార్డు చూసినా సీసీ రోడ్లు, బీటీ రోడ్లు ఎక్కడిక్కడ ధ్వంసమై కనిపిస్తుండటంతో పట్టణ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు వర్షం పడితే సీసీ రోడ్లన్ని బురదమయమై అవుతున్నాయి. బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే పత్రికల్లో మాత్రం వందల కోట్లతో నర్సంపేటలను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పుకుంటున్నారు తప్పా ఈ సుందరమైన పనులు ఎక్కడ కానరావడం లేదని ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు. ఇటీవల కాలంలో పట్టణాన్ని సుందరంగా చేపట్టడానికి రూపాయలు 50 కోట్లు మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటిఆర్ సహకారంతో టియూ ఎఫ్‌ఐటిసి నుండి నిధులు మంజూరి కాగా ఈ నిధులతో మిషన్ భగీరథ మెగా గ్యాస్(పీఎన్‌జీ) పైప్‌లైన్ పనులతో పాటు పాక్షికంగా విధ్వంసమైన రోడ్లకు తక్షణమే మరమ్మత్తులు చేస్తామని మున్సిపల్ జనరల్‌బడీ సమావేశంలో తీర్మాణించారు. ఇట్టి నిధుల వివరాలు కేటాయింపు చూస్తే మాధన్నపేట రోడ్డు వెడల్లు చేసి డివైడర్ నిర్మించుటకు రూపాయలు 2 కోట్లు కేటాయించినట్లు ప్రకటించారే తప్పా ఇంత వరకు పనులు కేటాయించకపోవడంతో కొద్దిపాటి వర్షానికే మాదన్నపేట రోడ్డు అంతా లోతట్లు ప్రాంతాన్ని తలపించడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా అంతర్గత సీసీ రోడ్లు, సైడు కాల్వల నిర్మాణానికి రూపాయలు పది కోట్లు, రింగ్ రోడ్డు నిర్మాణానికి ఐదు కోట్లు పట్టణ సుందరీకరణకు రూపాయలు మూడు కోట్లు జయలక్ష్మి సెంటర్ నుంచి పాఖాల రోడ్డుకు ఇరువైపుల సైడు కాల్వల నిర్మాణానికి రూపాయలు 90లక్షలు ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌజ్ నుంచి ఎంఎఆర్ ఫంక్షన్‌హాల్ వరకు వయా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ రోడ్డుకు ఇరువైపుల సైడు కాల్వల నిర్మాణం కోసం రూపాయలు 2 కోట్లు, ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌజ్ నుండి నెక్కొండ రోడ్డు కాల్వ వరకు రోడ్డుకు ఇరువైపుల సైడు కాల్వ నిర్మాణానికి రూపాయలు 70లక్షలు గ్రేన్ మార్కెట్ వెనుకాల ఉన్న పెద్ద కాల్వ నుంచి ఎంఏఆర్ ఫంక్షన్‌హాల్ వరకు డ్రైనేజి నిర్మాణానికి 1.80 కోట్లు, అదేవిధంగా అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపుల సైడు కాల్వల నిర్మాణం కొరకు 1.30 కోట్లు, మాదన్నపేట రోడ్డు నుంచి నెక్కొండ రోడ్డు రెడ్డిఫంక్షన్‌హాల్ వెనుక గల పెద్ద కాల్వ వరకు వైఎస్సార్ విగ్రహం వరంగల్ రోడ్డు సల్లేజ్ డ్రైన్ నిర్మాణం కొరకు రూపాయలు 4 కోట్లు, పాఖాల రోడ్డు నుంచి మహబూబాబాద్ జాతీయ రహదారి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూపాయలు 60లక్షలు కేటాయించారు. ఇలా నిధుల కేటాయింపు కాగితాలకే పరిమితమైంది తప్పా క్షేత్రస్థాయిలో పనులు కనిపించకపోవడంతో ఎక్కడ చూసిన రోడ్డు ధ్వంసం నీటి నల్వ గుంటలు, బరదగుంటలు కనిపించడంతో అందమైన పట్టణం అంటే ఇలానే ఉంటుందా అని ప్రజలు ముక్కున వేలేసుకొని విమర్శిస్తున్నారు. ఒకపక్క ఎంతో అభివృద్ధి చేశామంటూ దశాబ్ది ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించడంపై చూపిన శ్రద్ధ పనులపై లేదంటూ పట్టణ ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఇదిలా ఉంటే పైప్‌లైన్ల నిర్మాణం పేరుతో వల్లబ్‌నగర్ స్టేడియం నుంచి ఖానాపురం రోడ్డు వరకు జాతీయ రహదారికి ఇరువైపుల రోడ్డును తవ్వుతుంటే ఇదేమి అభివృద్ధిరా బాబో అని వాపోతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆయా రాజకీయ పార్టీలు ఎవరికి వారు ప్రచారాలు ప్రారంభించిన క్రమంలో ఎన్నికల కమీషన్ ఎన్నికలకు నగారా మోగిస్తే ఎన్నికల కోడ్ పడి ఈ పనులన్ని ముందుకు సాగుతాయో లేదో పట్టణంలో సమస్యలన్ని తిష్టవేసే ప్రమాదం ఉందని సందిగ్ధంలో పట్టణ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు, పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని కోరుతున్నారు.






# ప్రాణం తీసిన ఆన్‌లైన్ గేమ్

(మొదటి పేజీ తరువాయి..)

ఇలాంటి ఆటలు వద్దని శుక్రవారం ఉదయం తండ్రి మందలించడంతో మనస్థాపం చెంది రాత్రి సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతిచెందినట్లు పేర్కొన్నారు. మృతుని తండ్రి ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# మండలంలో విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ భూత్ కమిటీలు



**హసన్‌పర్తి జూన్24 ప్రభాతవార్త:**

వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహెందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగల్లపల్లి తిరుపతి రెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పుట్ట తిరుపతిలు మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీలు వేశారు.

ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కార్యోన్ముకులై పని చేయాలని అప్పుడే అధికార పార్టీ అరాచకాలను అడ్డుకోవచ్చని అన్నారు. బిఆర్‌ఎస్ నాయకుల కబ్జాలు అరాచకాలు అవినీతి ప్రజల్లోకి తీసుకుపోవాలని కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఎలా ఉందో ప్రతి ఒక్కరికం వివిరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చాణక్య రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు రామంచ ధయాకర్, యూత్ అధ్యక్షులు రాఘవ రెడ్డి, సీనియర్ నాయకులు సతీష్, రంజిత్, వినీత్, దిలీప్, దామోదర్, రాంరెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైనాన్స్ వేదింపులు తాళలేక వ్యక్తి మృతి

## పోలీసులకు పిర్యాదు చేసిన మృతుని బార్య



**హసన్‌పర్తి జూన్24 ప్రభాతవార్త:**

నగరంలోని ఓ ప్రైవైట్ ఫైనాన్స్ వేదింపులు పడలేక హసన్‌పర్తి మండలం పలివేల్పుల గ్రామానికి చెందిన సల్ల రాజ అంకూస్ అను వ్యక్తి మృతి చెందని ఘటన శనివారం చోటుచేసుకుంది. మృతుని భార్య స్థానిక పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం కుటుంబ అవసరాల నిమిత్త వరంగల్‌లోని హంటర్ రోడ్డులోని హిందుస్తాన్ ప్రైవేట్ ఫైనాన్స్‌లో తన భూమి పత్రాలు కుదువ పెట్టి అప్పు చేశాడు. గత సంవత్సరం నుండి ప్రతి నెల కిస్తీలు చెల్లిస్తుండగా ఈ నెల ఆలస్యం కావడంతో కంపెనీ వాల్లు ఇంటిపైకి వచ్చి ధౌర్జన్యం చేయడంతో మనస్తాపానికి చెంది ఇంట్లో ఉన్న గడ్డీ మందు తాగడంతో ఫైనాన్స్ సిబ్బంది పారిపోయారు. విషయం గమనించిన మృతుని భార్య స్థానికులకు సమాచాంం ఇచ్చి హుటాహుటిన ప్రభుత్వ హాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతిని భార్య ఇచ్చిన ఇచ్చిన పిర్దాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గృహలక్ష్మి పథకం క్రింద రూ.6లక్షలు ఇవ్వాలి

**కేసము ద్రం, జూన్ 24, ప్రభాతవార్త**

గృహలక్ష్మి పథకం కింద ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.6లక్షలు ఇవ్వాలని సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేసారు. మండలకేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ రూ.5లక్షలతో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీ అటకెక్కిందని, సొంతింటి కల నెరవేరుతుందనుకొని ఆనందపడ్డ ప్రజల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని ఆరోపించారు. మళ్లి తాజాగా గృహలక్ష్మి పథకం క్రింద ఇళ్ల



నిర్ి మంచుకునేందుకు మూడు విడతలుగా రూ.3 లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, ఇటుక, సిమెంటు, ఐరన్ రేట్లు విపరీతంగా పెరిగాయని, ప్రభుత్వం ఇచ్చే రూ.3 లక్షలతో ఇల్లు నిర్మించుకోవడం ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం విశయంలో ప్రభుత్వం రోజుకోవిధంగా వ్యవహరిస్తున్నదన్నారు. స్వంత ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మాణం కొరకు రూ.6లక్షలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే స్థలం కేటాయించాలని ఆయన డిమాండ్ చేసారు. అర్హులైన వారందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తూ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సమా గ్రి మొత్తం ప్రభుత్వమే పంపిణి చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కామ సాయిచరణ్, పిన్నోజు బాలాచారి పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



### విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి



**ఖానాపురం, జూన్ 24, ప్రభాతవార్త**

విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతిచెందిన సంఘటన మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. బాదితుడు ఎర్రబెల్లి సంపత్‌రావు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం 12గంటల సమయంలో గ్రామ సమీపంలో వ్యవసాయ బావి వద్ద మేత మేస్తున్న క్రమంలో విద్యుత్ వైర్ తగిలి గేదె మృతిచెందిందన్నారు. దీంతో బాదిత రైతు కన్నీటి పర్యాంతమయ్యారు. గేదె విలువ 70వేల విలువ ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి తనకు నష్టపరిహారం అందించాలని బాదితుడు కోరారు.

### తాటిచెట్టు నుంచి జారీపడి గీతకార్మికునికి తీవ్రగాయాలు



**కొడకండ్ల, జూన్ 24 ప్రభాతవార్త :**

మండలకేంద్రానికి చెందిన సూదగాని వెంకన్నగౌడ్(42) వృత్తిలో భాగంగా శనివారం తాటిచెట్టు ఎక్కి దిగే క్రమంలో మోకు జారీ కింద పడగ నడుముకు బలమైన గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని, ప్రైవేటు ఆస్పత్రికి చికిత్స కొరకు తరలించారు. తీవ్రగాయాలైన గీతకార్మికుడిని ఆదుకోవాలని గౌడ సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు.

### ముగ్ధుంపురం వాసి అదృశ్యం



**చెన్నారావుపేట, జూన్ 24, ప్రభాతవార్త**

మండలంలోని ముగ్ధుంపురం గ్రామానికి చెందిన పుట్టబిక్షపతి అదృశ్యమైనట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. శుక్రవారం ఇంట్లో భార్య కృష్ణవేణితో గొడవపడి ఆపై చెప్పాపెట్టకుండా ఇంట్లో నుండి వెళ్లిపోయాడన్నారు. ఆచూకి కోసం కుటుంబ సభ్యులు, బందువులు వెతికినా ఎలాంటి సమాచారం లభించలేదన్నారు. అతని కుమారుడు పుట్ట రాకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ముదిరాజులను అవమానపరిచిన కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి



**పాలకుర్తి, జూన్ 24 ప్రభాతవార్త :**

ముదిరాజులను అవమానపరిచిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని ముదరాజ్ సంఘం నేతలు డిమాండ్‌చేశారు. శనివారం మండలకేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ కులంపేరుతో దూషించడం అవమానపర్చడం సరికాదన్నారు. కులాల మధ్య అసమానతలు సృష్టించడం సరికాదని, ముదిరాజులు అన్ని రంగాల్లో ముందుండాలని సామాజిక, రాజకీయ రంగాల్లో తమ చైతన్యాన్ని చాటిచెప్పాలని ఈసందర్భంగా కోరారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు దాసరి మధు, డైరెక్టర్లు మామిండ్ల రమేష్‌రాజా, జీడి మనోహర్, దుంపల సంపత్, సొసైటీ సభ్యులు రేగుల కృష్ణ, జీడి నిరంజన్, ఎలబోయిన సోమేష్, సంపత్, నాగరాజు, బాలరాజు, అశోక్, భాస్కర్, సాగర్, అభిలాష్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ బుగులు వేంకేశ్వరస్వామి వారి వారకళ్యాణము



**చిల్పూర్ జూన్ 24 ప్రభాతవార్త :**

చిల్పూర్ గ్రామంలోని వెంకన్న సన్నధిలో ఆషాడమాసం శనివారం రోజు స్వామివారికి వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా అర్చకులు వారకళ్యాణమును నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణం అనంతరం ఇల్లందుకు చెందిన గుగులోతు సుధాకర్-మమత అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు ముల నాగరాజు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సికిల్ సెల్ స్క్రీనింగ్‌పై అధికారులకు అవగాహన సదస్సు



**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం సికిల్ సెల్ స్క్రీనింగ్‌పై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అంగన్వాడీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లోని పిల్లలు సికిలి సెల్ ఎనీమియా వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొని ప్రతి ఒక్క గిరిజన విద్యార్థికి రక్త నమూనా పరీక్షలు చేసేందుకు వైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రాథమిక వైద్య పరీక్షల్లో వ్యాధిన నిర్ధారణ జరిగినట్లయితే వారి యొక్క రక్త నమూనాలను తదుపరి పరీక్షల నిమిత్తం తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌కు పంపించడం జరుగుతుందని అన్నారు. అక్కడ వ్యాధి నిర్ధారణ పూర్తి స్థాయిలో జరుగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ మమత, పిహెచ్ఎన్ శోభ, ఎల్‌టి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల సలేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మద్దినేని తేజరాజు అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలన తొమ్మిదేళ్ల పూర్తయిన సందర్భంగా పరిపాలన, పురస్కరించుకొని మమాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా శనివారం పసర గ్రామంలో 74వ బూతు కేంద్రంలో కేంద్ర, పథకాలను ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలు కేసీఆర్ ప్రభుత్వ తమవిగా చెప్పుకుంటూ పబ్బంగా గడుపుతుందని అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, అమలు కావాలనే లక్ష్యంతో అంత్యోదయ వ్యక్తి అభివృద్ధి లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షుడు మద్దినేని శ్రీనివాస్, సోమల్లు, వీరబోయిన సతీష్, బొంతల రాజు, కేశ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణకు ఉద్యమకారుల వినతి

**నల్లబెల్లి, జూన్ 24, ప్రభాతవార్త**

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగకు తెలంగాణ ఉద్యమకారుల ఆకలి కేకల ఫోరం ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కన్వీనర్ బొట్ల పవన్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం ఉద్యమించిన ఉద్యమకారులను బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ విస్మరించడం బాదాకరమని దీనిపై ఉద్యమకారులకు కలిసి మద్దతు ఇవ్వాలని మందకృష్ణమాదిగను కోరడం జరిగిందన్నారు. దీనికి స్పందించిన మందకృష్ణమాదిగ ఉద్యమకారులకు స్థలాలు అందేవరకు న్యాయం జరిగే వరకు వెన్నంటి ఉండి ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తానని హామి ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

**CHANGE OF NAME**

I, **DASARI SAMATHA** D/o **DASARI RAJARAM**, R/o H. No. OLD D-42, 24 Area, Romped, Yellandu, Bhadradri Kothagudem District, Telangana. After marriage I changed my name as **DULAM HARSHITHA** W/O **DULAM VENKATESHWAR RAO** D/o **DASARI RAJARAM** R/o H. No. 6-11/1, Police Station Road, Bhupalapally, Jayashankar District, Telangana.




## విద్యా హక్కుల సమస్యలపై వినతి

*మహాముత్తారం, జూన్ 24, ప్రభాతవార్త*



మహాముత్తారం మండల ఎంఈఓ కార్యాలయంకు విద్యా హక్కుల సమస్యలపైన విద్యాధికారి వినతిని అందజేయడం కోసం వెళ్లగా కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో ఫోటో దిగి నిరాశతో వెనుదిరిగి రావడం జరిగిందని ఎన్ఎస్‌యుఐ మండల నాయకులు పుట్టపాక వీరస్వామి తెలిపారు. విద్యకు పెద్ద దిక్కు అయిన కార్యాలయం మూత ఉండడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని వాపోయారు.

## జిపి కార్మికుల సమస్యలకై భూపాలపల్లిలో ర్యాలీ

*మహాముత్తారం, జూన్ 24, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు తలపెట్టిన కార్మికుల హక్కుల కొరకై శనివారం మహాముత్తారం మండల అధ్యక్షుడు యండి షఫీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు తమ హక్కుల సాధనకై జిల్లా కేంద్రానికి చేరుకొని భారీ ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు. ఈనిరసన కార్యక్రమంలో మహాముత్తారం మండల కమిటీ ఉపాధ్యక్షుడు కాంతల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి స్వామి, సలహదారుడు మండల రాజు, కోశాధికారి పుల్యాల రాజు, మహాముత్తారం మండల గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## విద్యార్థినీలకు పాఠ్య పుస్తకాల అందజేత

*కాటారం, జూన్ 24, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను శనివారం సియంఓ కిషన్ రావు సందర్శించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీలకు పాఠ్య పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయినీలు, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## నర్సరీలను సందర్శించిన ఏపిఓ

*మల్హర్‌రావు, జూన్ 24, ప్రభాతవార్త*

మండలంలోని వల్లెంకుంట, కొండంపేట గ్రామాల్లోని నర్సరీలను శనివారం ఏపిఓ గిరి హరీష్ సందర్శించారు. ఈసందర్భంగా నర్సరీలో పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు. మొక్కలను షాఫ్టింగ్ గ్రేడింగ్ చేసి ఖాళీగా ఉన్న ఆబ్యాగ్‌లలో లోకల్ స్టంప్స్ విత్తనాలు నాటాలని సూచించారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు లక్ష్మీ నారాయణ, మహేష్ పాల్గొన్నారు.

# బాధితుల ఇంటికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు

**-బిఆర్ఎస్ నాయకుల వినూత్న ప్రయత్నం**

*చిట్యాల, జూన్ 24, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ నాయకులు బాధితుల ఇంటికి వెళ్లి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చూడుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పథకాలను గడపగడపకు చేర్చాలనే ప్రభుత్వ ప్రయత్నానికి నాయకులు ఊతమిస్తున్నారు. మండలంలోని గోపాల్‌పూర్, నవాబుపేట గ్రామాలను సందర్శి:చి ముగ్గురు బాధితులకు రూ.లక్ష 9వేల చెక్కులను పంపిణీ చేసి బాధితుల ఆదారాభిమానాలను పొందుచున్నారు. ఇదే ప్రయత్నంలో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించడం మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అనుచరుడిగా నిత్యం ప్రజల మధ్య ఉంటున్న జడ్పీటీసీ గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి సారథ్యంలో వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ముందు రోజుల్లో నాయకత్వాన్ని పటిష్టం చేసి వీలైనంత ఎక్కువ మంది నాయకులను గ్రామాల బాట పట్టేలా చూస్తామని నాయకులు చెబుతున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, దుప్పటి రజిత-శ్రీనివాస్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ ఏరుకొండ గణపతి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకుడు కసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు పిట్ట సురేష్ బాబు, నాయకులు పర్లపెల్లి భద్రయ్య, బొమ్మ శంకర్, అమరేందర్ రెడ్డి, కాట్రేవుల కుమార్, కీసర సురేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూసమస్యతో కలత చెంది మహిళా ఆత్మహత్యయత్నం

*మల్హర్‌రావు, జూన్ 24, ప్రభాతవార్త*

తన ఇంటి స్థలం అయిన భూతగాదాలతో కలత చెంది ఓ మహిళ పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్యాయత్నం చేసుకునే ప్రయత్నం చేసిన సంఘటన శనివారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. కొయ్యూర్ పోలీసులు, గ్రామసుల పూర్తి కథనం ప్రకారం..గ్రామానికి చెందిన అడ్డూరి రమ అనే మహిళ తన ఇంటి పెరడు స్థలం 12గుంటలు తన సోదరుడు మొత్తం నాదేనని నీకు దిక్కున్న చోట చెప్పుకొమ్మని బెదిరింపులకు గురి చేయడంతో మనస్థాపం చెందిన మహిళ పురుగుల మందు డబ్బాలో ఐను చివరలో ఉన్న వాటర్ ట్యాంకు ఎక్కి ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి ప్రయత్నం చేసినట్లుగా తెలిపారు. విషయం తెలుసుకున్న కొయ్యూర్ ఏఎస్ఐ కుమారస్వామి, కానిస్టేబుల్ సురేష్‌తో సంఘటన స్థలానికి చేరుకొని బాధితురాలుకు న్యాయం చేస్తామని నచ్చజెప్పడంతో మహిళ ఆందోళన విరమించింది.



## విత్తన దుకాణాల్లో వ్యవసాయ అధికారుల తనిఖీలు

**-విత్తన నమునాలు సేకరణ**

*మల్హర్‌రావు, జూన్ 24, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూర్‌లోని మన గ్రోమోర్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం షాపుల్లో శనివారం వ్యవసాయాధికారి ముంజ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీలలో భాగంగా విత్తనాల నాణ్యత ప్రమాణాలు పరీక్షించడం కొరకు పత్తి విత్తన నమునాలను సేకరించి విత్తన పరీక్ష కేంద్రం రాజేంద్రనగర్‌కు పంపించినట్లు ఏఓ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి డీలరు విత్తన వివరాలను స్టాక్ రిజిష్టర్‌లో పొందుపరుచాలన్నారు. విత్తన కంపనీ యొక్క స్టోర్స్ సర్టిఫికెట్ ఉన్న వాటినే అమ్మాలని, సోర్స్ సర్టిఫికెట్ లేని విత్తనాలు అమ్మిన కనీస ధరకంటే ఎక్కువ అమ్మిన లేదా విత్తనాల కృత్రిమ కొరత సృష్టించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రతి రైతు బాధ్యతగా బిల్లు తీసుకొని పంటకాలం అయ్యే వరకు బిల్లు, విత్తనం సంచులను దాచుకోవాలని తెలిపారు.

# మృతుని కుటుంబానికి కీర్తిరెడ్డి పరామర్శ

*గణపురం, జూన్ 24, ప్రభాతవార్త*



గణపురం మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన చంద లక్ష్మీనారాయణ మృతి చెందగా వారి దశదిన కార్యక్రమంలో భాగంగా బిజేపి రాష్ట్ర అధికారి ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి శనివారం పరామర్శించారు. ఈసందర్భంగా మృతుని కుమారులు చంద రవీందర్, గణపురం మండల మేదరి సంఘం అధ్యక్షుడు చంద ప్రసాద్‌లతో పాటు వారి తల్లిని ఓదర్చారు. ఈమేరకు మృతుని ఆత్మశాంతి చేకూరేలా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా కీర్తిరెడ్డికి మేదరి కుల సంఘ సమస్యలపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోశాధికారి పర్ల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పిల్లి రాయలింగు, జిల్లా గౌరవ అధ్యక్షులు రేపాల లక్ష్మయ్య, బిజేపి మహిళా మోర్చా నాయకురాలు, మేదరి సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు బూర పద్మ-రమేష్, భూపాలపల్లి మండల అధ్యక్షుడు గైని చంద్రశేఖర్, గణపురం మండల ప్రధాన కార్యదర్శి కూచనపల్లి శ్రీధర్‌ల ఆధ్వర్యంలో పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులకు అందిస్తున్న పూర్తి సబ్సిడీ రూ.లక్ష రుణాల విషయంలో మేదరి కులస్థులకు అత్యధికంగా చేయూతనిచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా కుల వృత్తి వెదురు బొంగులపై ఆధారపడి జీవించే ప్రతి ఒక్క నిరుపేద మేదరులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాల విషయంలో మేదరి కులస్థులను ప్రత్యేకంగా గుర్తించి వారికి చోదోడువాదోడుగా ఉండాలని కోరారు. మేదరి కులం దేశంలోని రాష్ట్రాలల్లో ఎస్సీ, ఎస్టీ జాబితాలో ఉందని, కేవలం తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో బిసీ-ఏ గా కొనసాగుతుందని, దీంతో మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్‌లలో ఉంటున్న మాయెక్క రక్తసంబంధీకులకు, వివాహ బంధాలకు అందరికీ ఇబ్బందులు ఎదురౌతున్నాయని, కావున మేదరి కులాన్ని దేశ వ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ మాదిరిగా తెలుగు రాష్ట్రాలను కూడా కలిపే విధంగా కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి తగు న్యాయం చేయాలని కీర్తిరెడ్డిని కోరినట్లు వారు ప్రకటించారు. ఈపరామర్శ కార్యక్రమంలో వారితో పాటు మేదరి సంఘం జిల్లా, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కేయూ వీసీ స్వదేశాగమనం



*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 24 ప్రభాతవార్త :* కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ తన విదేశీ పర్యటన విజయవంతంగా పూర్తిచేసుకుని నేడు స్వదేశానికి తిరిగి రానున్నారు. ఆయన ఈ కార్యక్రమంలో బ్రిటీష్ విశ్వవిద్యాలయాలు అయిన వేల్స్ సెయింట్ డేవిడ్ యూనివర్శిటీతో కొలబరిటివే ప్రాజెక్టు నిమిత్తం వారు నిర్వహించిన కార్యశాలలో ఇండేజినియస్ నాలెడ్జ్, కల్చర్ అండ్ గ్రీన్ ఫ్యూచర్స్ : ది కోయాస్ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై ప్రసంగించారు. ఆచార్య రమేష్ తెలంగాణ కోయ ప్రజల జీవన విధానం, వారి వ్యవసాయ విధానం, ప్రకృతికి దగ్గరగా వారి జీవనం, వారి ఆహారపు సేకరణ అలవాట్లు, వారు ఉపయోగించే పనిముట్లు, మరియొక్క కల్చర్ స్థానిక సముదాయాలు, సాంస్కృతిక అంశాలు, పండుగల గురించి తన అంశంలో ప్రస్తావించారు. ఆసియాలోని అతిపెద్ద ఆదివాసీ పండుగ మేడారం జాతర గురించి వివరించారు. వారి ఆరోగ్య అలవాట్లు, రోగాల నిరోధనకు తగ్గింపు, ఉపయోగించే ప్రకృతి పద్ధతులు, సుస్థిర పద్ధతులు, వివిధ వ్యాధుల చికిత్స, ఔషధ మొక్కలు, మెడిసిన్స్, ప్లాంట్స్ గురించి పద్ధతులు గురించి వివరించారు. ప్రకృతితో సహజీవనం, పర్యవరణ హిత జీవనం గురించి వివరించారు. ఇరుదేశాలు, ఇరు యూనివర్శిటీల మధ్య భాగస్వామ్యం జరగడానికి ప్రతినిధులను కూడా విశ్వవిద్యాలయానికి ఆహ్వానించారు. ఈ భాగస్వామ్యంతో పెద్దఎత్తున పరిశోధన మార్పిడికి అవకాశం ఉంటుందని ఆచార్యరమేష్ తెలిపారు. ఆచార్య రమేష్ వెంట అడ్జెంక్ట్ ఫాకల్టీ కె.దామోదర్‌రావు, జియాలజి విభాగ అధిపతి ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి ఉన్నారు.




## నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆరూరి

*ప్రభాతవార్త- హన్మకొండ:*



గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల నిర్మాణాలను బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న డ్రైనేజి పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, డివిజన్ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 58వ డివిజన్‌లో మహాజన్ సంపర్క్ అభియాన్

*ప్రభాతవార్త- హన్మకొండ:*



మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 58వ డివిజన్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ నెంబర్ 183లో చెపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు జన్ను మధు, ప్రధాన కార్యదర్శి నల్ల రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నర్మెట్ట శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గిరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి అందజేత

*పర్వతగిరి, జూన్ 24, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శనివారం బక్కి వీరలక్ష్మికి 18 వేల రూపాయల చెక్కును సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ జనార్ధన్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం

*పర్వతగిరి, జూన్ 24, ప్రభాతవార్త*



ఉపాధ్యాయ సవఘాల సమన్వయ సమావేశం శనివారం మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ప్రదానంగా విద్యార్థులు నమోదు తక్కువ ఉన్న పాఠశాలల ఉపాధ్యాయుల సర్ధుబాటు అంశంపై ఈ సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులను వివిధ పాఠశాలలకు సర్ధుబాటు చేయడం జరిగింది. ప్రభుత్వం పాఠశాలలకు అన్ని మౌళిక వసతులు, సదుపాయాలు సమకూరుస్తున్నందున ఉపాధ్యాయులు నమోదు, హాజరు శాతం పెంచుకొని ఈ అకాడమిక్ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఇప్పటి నుండి చర్యలు తీసుకోవాలని తెలుపనైనది. ఈ కార్యక్రమంలో పర్వతగిరి నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, పర్వతగిరి, కొంకపాక, ఏనుగల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు జలీల్, ప్రేమ్ సాగర్, హైమవతి అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎంఈవో, నోడల్ ఆఫీసర్, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు కలిసి పర్వతగిరి ఉన్నత పాఠశాలలో రాగి జావా సరఫరాను పరిశీలించడం జరిగింది. మధ్యాహ్న భోజన సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం కేజీబివి పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ 100 శాతం విద్యార్థుల హాజరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతను సాధించుటకు అందరు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కేజీబీవీని సందర్శనలో ఎంఈఓ చదువుల సత్యనారాయణ రావు, నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ యండీ జలీల్, కేసీబీవీ స్పెషల్ ఆఫీసర్ నజియా సల్మా పాల్గొన్నారు.

## కేసిఆర్‌ని కలిసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

*ప్రభాతవార్త- హన్మకొండ:*



పరకాల నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని సీఎం కేసిఆర్‌ని కోరినట్లు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి కేసిఆర్‌ని ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన నడికూడ, దామెర పోలీస్టేషన్‌లకు భవనాలు, పరకాల నడికూడ ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం, మండలాలకు గ్రామాలకు అనుసందానంగా ఉండే రహదారుల పునరుద్దరణకు కొత్త రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరి చేఆయలని సీఎం కేసిఆర్‌ని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం కేసిఆర్ సానుకూలంగా స్పందించారని నిధులు మంజూరు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

## కేయూ రిజిస్ట్రార్‌కు జేఏసీ వినతి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 24 ప్రభాతవార్త :*



కేయూలో గత కొన్నేళ్ల నుంచి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్స్ అందరిని రెగ్యులర్ చేయాలని కోరుతూ గత నెలరోజుల నుంచి వివిధ రూపాల్లో ఆందోళనచేస్తున్నామని ప్రభుత్వానికి తమ గురించి సానుకూలమైనటువంటి నివేదికను సమర్పించాల్సిందిగా కేయూ రిజిస్ట్రార్ ప్రొ.శ్రీనివాసరావుకు శనివారం కేయూ కాంట్రాక్టు అధ్యాపక జేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి సానుకూలమైన నివేదిక ఇస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డా.పి.కరుణాకర్‌రావు, డా.బి.సతీష్, డా.రఘువర్ధన్‌రెడ్డి, డా.బివి వెంకటగోపినాథ్, డా.ఫిరోజ్‌పాషా, డా.మామిడి లింగయ్య, డా.చిర్ర రాజు, నిరంజన్, మాదాసి కనకయ్య, సూర్యం, సిద్దార్థ, రంజిత్, రమాదేవి, సునీత, రాజేష్ పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 24మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 24 ప్రభాతవార్త :*

కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 24మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో కొత్తగూడెం ఎస్సార్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఒకరు, ఆదిలాబాద్ వాగ్దేవి డిగ్రీ కళావాలలో ఒకరు, లక్షట్‌పేట్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఒకరు, ఖమ్మం గాయత్రి డిగ్రీ కళాశాలలో ఒకరు, సత్తుపల్లి నవభారత్ డిగ్రీ కళాశాలలో ఒకరు, మహబూబాబాద్ వాసవి డిగ్రీ కళాశాలలో ఒకరు, ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 9మంది, ఉట్నూర్ పుల్లాజీ బాబా డిగ్రీ కళాశాలలో నలుగురు, అజ్మిరా రేఖ శ్యామ్ డిగ్రీ కళాశాలలో ఒకరు, మంచిరానయల విద్యానికేతన్ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇద్దరు డిబారు అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

## స్వచ్ఛంద సేవా సంస్థల సేవలు గ్రామాలకు విస్తరించాలి

**-మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం**

*ప్రభాతవార్త- హన్మకొండ:*

ఆధునిక భారతదేశంలో సమాజంలో వస్తున్న ఎన్నో రుగ్మతల, ఆరోగ్య సమస్యల, మూఢ విశ్వాశాల నుండి ప్రజలను చైతన్యం చేయడంతో పాలు అభాగ్యులకు అనార్థులకు సేవ చేయడంలో స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర చాలా కీలకమైందని వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, న్యాయవాది చింతం సదానందం అన్నారు. హన్మకొండ జిల్లా కేంద్రం హంటర్ రోడ్డులోని గౌడ భవనంలో శనివారం సాయి శివాజీ ఒకేషనల్ వెల్ఫేర్ సొసైటి చైర్మన్ మాధం పద్మజాదేవి అధ్యక్షతన జరిగిన స్వచ్ఛంద సేవా సంస్థల రాష్ట్ర స్థాయి ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అత్యంత వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలకు స్వచ్ఛంద సంస్థల సేవలను విస్తరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మయూరి నాట్య కళాక్షేత్రం బృందం, శ్రీకళానిత కూచిపూడి నృత్య, కళాక్షేత్రం, దుంపేటి అనిత కథా బృందం చిన్నారులు, విశాఖ పట్నంకంకు చెందిన సతీష్, ఇంద్రజాల, ప్రదర్శనతో పాటు అంద కళాకారులు పాడిన పాటులు, డ్యాన్స్ గాయకులు ఆరూరి పూలమ్మ, లావణ్య, సభికులు ఆకట్టుకున్నాయి.

# ముదిరాజ్ కులస్తులపై అహంకారపూరిత వాఖ్యలు సరికావు

నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త

అగ్రకుల అహంకారంతో ముదిరాజ్ కులస్తులపై అహంకారపూర్తి వాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి వాఖ్యలు సరికావని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండాల మధన్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిళిలు అన్నారు. ముదిరాజ్ కులం సంబంధిత వ్యక్తిని దూషిస్తూ కులం పేరిట యావత్ కులాన్ని తీవ్ర అనుచిత వాఖ్యలు చేస్తూ తీవ్రమైన దూషణలు చేసిన నేపథ్యంలో అతడు చేసిన వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తూ వరంగల్ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ స్థాయి ముదిరాజులు నిరసన కార్యక్రమం చేపట్టి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వాఖ్యలపై ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని,ఎమ్మెల్సీ నుండి భర్తరఫ్ చేయాలని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేనిచో తీవ్రమైన చర్యలకు బాధ్యత వహించాల్సి



ఉంటుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ డివిజన్ అధ్యక్షులు జినుకల కొమ్మాలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు గొనెల పద్మ, నియోజకవర్గ నాయకులు డ్యాగాల శ్రీనివాస్, గుంటుక సోమయ్య, నర్సంపేట మండల అధ్యక్షుడు నూనె నర్సయ్య, దామ సాంబయ్య, పల్లె రమేష్, హంస విజయరామరాజు, తోట సాంబయ్య, మేడ బైరబోయిన ఐలేష్, స్వామి నాదం, ఈర్ల నర్సింహరాములు, పెండ్యాల కృష్ణ, సదానందం, లింగన్న, వెంకటేశ్వర్లు, వేణుచందర్, రవికుమార్, స్వామి, సాంబయ్య, ప్రభాకర్, ప్రశాంత్, కర్నాకర్, మహేందర్, శ్రీనివాస్, రాములు,నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులతో కుల పెద్దలు ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌కుల స్తులను ముదిరాజ్ కులాన్ని కించపరిచేవిధంగా అనుచిత వాఖ్యలు చేసినందుకు నిరసనగా నల్లబెల్లి మండల కేంద్రంలోని శనివారం ముది రాజ్‌కుల పెద్దలు కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడంతో పాటు ఎమ్మెల్సీ నుండి కౌశిక్‌రెడ్డిని బిఆర్ఎస్ ప్రభుత్వం బర్తరాఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డి వెంటనే బేషరతుగా ముదిరాజ్ కులాన్ని క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో అడుగు పెట్టనివ్వమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి పట్టణ ముదిరాజ్ అధ్యక్షుడు పాండవుల రాంబాబు, ఉపాధ్యక్షుడు పిట్టల ప్రవీణ్, సభ్యులు గోనెల నరహరి, గుండాల శ్రీశైలం, కుమారస్వామి, జక్కుల కుమార్, మేకల రాజయ్య, పెండ్యాల మహేందర్, శ్రీను, రవి, సూరయ్య, మోహన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాల అమ్మకాలను,అధిక ఫీజులను అరికట్టాలి




నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త

నర్సంపేటలోని ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న దోపిడీలను దృశ్య స్థానిక ఎంఈవోకి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు పాఠ్యపుస్తకాలను సంస్థలలోని అమ్మకాలు చేయడం ద్వారా ప్రైవేట్ యాజమాన్యాలు నిర్ణయించిన ధరలకు అనుగుణంగానే పేద విద్యార్థులు పాఠ్యపుస్తకాలను కొనుగోలు చేయడం జరుగుతుంది. అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గంలో ప్రతి గల్లీకి ఒకటి చొప్పున ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల పుట్టుకు రావడం ద్వారా వారి ఇష్టానుసారంగా ఫీజులు నిర్ణయించి పేద విద్యార్థుల దగ్గర దోపిడీ చేయడం జరుగుతుందని అన్నారు. దీని ద్వారా విద్యార్థులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అనేక విధాలుగా ఆర్థిక సంక్షోభానికి గురై కట్టలేని పరిస్థితుల్లో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వారు అన్నారు. ఇట్టి విషయాన్ని స్థానిక ఎంఈవోకి వినతి పత్రం అందజేసి స్పష్టంగా వివరించడం జరిగింది. ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాలల పైన అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకొని వెంటనే మూసివేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దిడ్డి పారథసారథి, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోగిలిచేర్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పట్టణ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా ఉత్తమ్ కుమార్



నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులుగా కటారి ఉత్తమ్ కుమార్‌ని నియమించడం జరిగింది. దీనికి ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు బయ్యరపు అఖిల్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాడాలని పార్టీ బలోపేతానికి క్రమశిక్షణకు కట్టుబడి పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డికి నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం డేటా ఎంట్రీని పూర్తి చేయాలి



ఖానాపురం, జూన్ 24, ప్రభాతవార్త

సంఘాలు తమ కార్యకలాపాలను పూర్తి స్థాయిలో నమోదు చేయాలని డీఆర్‌డీఏ అడీషనల్ డీఆర్‌డీవో గొట్టె శ్రీనివాస్ అన్నారు. శనివారం ఎస్ఈఆర్‌పి, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో వీవోఏలకు రివ్యూ నిర్వహించారు. సంఘాల సుస్థిరతలో ప్రతీ ఎస్‌హెచ్‌జీ యొక్క నెలవారీ సమావేశాలను అప్లోడ్ చేయాలని, వారి లావాదేవీలకు ఎంట్రీ చేయడం, బ్యాంకు లింకేజీ, నాన్ ఫార్మ్ ఫుడ్ ప్రాసెసింగ్ విభాగాల్లో అన్ని వీవోలకు ఈ నెల వరకు చేయాల్సిన ప్రగతిని వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం ఐబీ దయాకర్, డీపీఎం బ్యాంక్ లింకేజీ అనిత, డీపీఎం ఎన్ఎఫ్ఎన్ ఫార్మ్ భవాని, ఏపీఎం బ్యాంకు లింకేజీ ప్రేమ్‌కుమార్, ఏపీఎం కందిక సుధాకర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత, కోశాధికారి జ్యోతి, సీసీలు అన్ని గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.

## సామూహిక ఇంకుడుగుంతల నిర్మాణమే లక్ష్యం



నల్లబెల్లి, జూన్ 24, ప్రభాతవార్త

ప్రతి గ్రామంలో సామూహిక ఇంకుడుగుంతల నిర్మాణం చేపట్టడమే లక్ష్యంగా సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ముందుకు సాగాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని రుద్రగూడెం గ్రామంలో సామూహిక ఇంకుడుగుంతల నిర్మాణ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామంలో భాగంగా సామూహిక ఇంకుడుగుంతల స్థలాన్ని పరిశీలించడం జరిగింది. మండలంలోని ప్రతి గ్రామంలో ఈ పనులు వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు వీటి వేగవంతం కోసం పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గండె శ్రీనివాస్‌గుప్తా, మల్లాడి సాంబరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పద్మనాభ స్వామి, సిఏ నాగరాజు, మల్టీ పర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ చర్యలు ఏర్పాటు చేస్తాం



నల్లబెల్లి, జూన్ 24, ప్రభాతవార్త

మండల కేంద్రం నుండి శనిగరం క్రాస్ రోడ్డు వరకు వెళ్లే ప్రధాన రహదారి మూల మలుపు వద్ద తరుచు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తక్షణమే రక్షణ చర్యలు చేపడుతామని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రమాదాలు జరిగేచోటును ఆయన పరిశీలించారు. స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్‌కు ఈ ప్రమాదాల నివారణపై సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆర్అండ్‌బి ఏఇకి ఫోన్ ద్వారా సమాచారం అందించి ఆ శాఖ సహకారంతో రక్షణ చర్యలు చేయడం, రేడియం, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు వెంటనే చేసేందుకు సమాచారం అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

# నర్సంపేట వార్త

## అనుమతి లేని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ అనుమతి లేకుండా పాఠశాల రన్ చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎబీఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలోని ఉన్న ప్రైవేట్ స్కూళ్లలో ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా స్కూళ్ల పేర్ల ముందు టెక్నో ఐఐటీ మెడికల్ ఫౌండేషన్ పేర్ల మీద ప్రచారం నిర్వహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఎలాంటి వసతులు లేకున్నా కూడా మా యొక్క పాఠశాలలో డిజిటల్ ఐఐటీ మెడికల్ ఫౌండేషన్ సివిల్ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని ఫ్లెక్సీలు, బ్యానర్లు ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ పెడుతున్నారు. ఇలా వ్యవహరిస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి కార్పొరేట్ పాఠశాలలో రైట్‌టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం 25 శాతం రాయితీ ఇవ్వాలని అది ఇక్కడ ఇవ్వడం లేదు అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్స్ విక్రయించకూడదుకానీ ప్రైవేట్ పాఠశాలలో భగీరథంగానే పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్లు విక్రయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సుకుమార్, సుష్మ తదితరులు పాల్గొన్నారు.



# సంఘం అనేది ఒక సామాజిక బాధ్యత

**ఉద్యోగుల సమస్య పరిష్కారానికి టీఎన్జీవోస్ కృషి**

**టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్**




**ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :**
సంఘం అంటే రాజకీయ పదవి కాదని, అదొక సామాజిక బాధ్యతని టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ అన్నారు. హైదరాబాద్‌లోని టీఎన్జీవోస్ కేంద్ర సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ అధ్యక్షతన శనివారం జరిగిన రాష్ట్ర టీఎన్జీవోస్ కార్యవర్గం సమావేశానికి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజుతో కలిసి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ మంజూరుకు కృషి చేసినందుకు ప్రభుత్వానికి, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిళ్ల రాజేందర్, మారం జగదీశ్‌లకు టీఎన్జీవోస్ ములుగు జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలు ఇవ్వాలని, పీఆర్సీ కమీషన్ వేసి, ఐర్ ప్రకటించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులందరికి హెల్త్ కార్డుల జారీ విషయంలో కూడా చొరవ చూపాలని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ముందు సిపిఎస్ ఉద్యోగులకు, ఓపిఎస్ అమలు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ట్రాన్స్‌ఫర్‌లు, ప్రమోషన్‌లు చేపట్టాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో టీఎన్జీవోస్ కార్యాలయం ఏర్పాటు చేసే విధంగా మీ అడుగు జాడలో కృషి చేస్తామని అన్నారు.

# ఇచ్చిన హామీలపై నిలదీస్తున్న ప్రజలు

**స్థాయి మరిచి వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిటమట రఘు**



**ఏటూర్‌నాగారం, జూన్ 24, ప్రభాతవార్త:**
ప్రజలకు ఇచ్చిన హామీలపై బీఆర్ఎస్ నాయకులను ప్రజలు నిలదీస్తుంటే స్థాయి మరిచి వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిటమట రఘు అన్నారు. శనివారం స్థానిక మండల పార్టీ కార్యాలంయలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని ప్రజలు నిలదీస్తున్న దృశ్యాన్ని చిత్రీకరిస్తున్న మృదిరాజ్ బిడ్డ జీఎస్ఆర్ య్యూటూబ్ చానల్ కెమెరమెన్‌ను కౌశిక్ రెడ్డి తన స్థాయి మరిచి నిర్బందించి దుర్భాలాషలాడటం బీఆర్ఎస్ పార్టీ పతనానికి నాంది అన్నారు. ఖమ్మం జిల్లాలో రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని ధర్నా చేస్తే రైతులన జైలుకు పంపిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీకి ఉందని అన్నారు. పల్లె ప్రగతిలో కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును రైతులు రుణమాఫీ హామీ ఏమైందని ప్రశ్నిస్తే రైతులను జైలుకు పంపుతానని అనడం ఎంత వరకు సమంజసమన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయూబ్ ఖాన్, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, మండల అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, సీనియర్ నాయకులు ఖలీల్ ఖాన్, వావిలాల నర్సింహారావు, చెన్నూరి బాలరాజు, ఉప సర్పంచ్ కర్ల అరుణ, వావిలాల చిన్న యల్లయ్య, క ట్కూరి రాధిక, కొండగొర్ల పోషయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షుల సర్వ అక్షిత్ కుమార్, తాళ్లపల్లి నరేందర్, కాంగ్రెస్ నాయకులు, క కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన మహిళ



**ఏటూర్‌నాగారం, జూన్ 24, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని జానపట్ల సుమ తన పుట్టిన రోజు సందర్భంగా శనివారం సామాజిక వైద్య శాలలో స్వచ్ఛంధంగా రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ సుమను శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని,సుమను ఆదర్శంగా తీసుకొని సకాలంలో రక్తదానం చేసి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మెరుగు హరీశ్, కాళ్ల రామకృష్ణ, బండపల్లి సంతోష్,నాగవత్ కిరణ్, ఎండి అజహార్, ల్యాబ్ ఇంచార్జి మురళీ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి ఆర్థికసాయం

**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 24 ప్రభాతవార్త :**
మండలంలోని తాటికొండ గ్రామంలోని 10వ వార్డులో మహ్మద్ ఇబ్రహీం అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందారు. ఈసందర్భంగా శనివారం వైస్ ఎంపీపీ చల్ల సుధీర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఇవే కాకుండా గ్రామంలోఎవరు మృతిచెందినా తక్షణ ఖర్చుల నిమిత్తం మృతుల కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందచేస్తూ వైస్ ఎంపీపీ తన మానవత్వాన్ని చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు సిద్దుల సుదర్శన్, ఘణపురం రాజేందర్, మహ్మద్ అక్బర్, గ్రామ కారోబార్ ఎండి.సలీం, వాటర్ మెన్ రచ్చ శ్రీనివాస్, గ్రామ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## పాలంపేట హైస్కూల్‌లో నో బ్యాగ్ డే

**ఫిల్టర్ బెడ్‌ను సందర్శించిన విద్యార్థులు**




**వెంకటాపూర్, జూన్ 24, ప్రభాతవార్త :**
రాష్ట్ర విద్యాశాఖ ఇచ్చిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నెలలో నాల్గవ శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహించాలని సూచించగా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట హైస్కూల్‌లో శనివారం నో బ్యాగ్ డేను నిర్వహించారు. విద్యార్థులకు పరిసరాలలో ఉండే చారిత్రక ప్రదేశాలు, ముఖ్య కార్యాలయాలు, పాఠశాలలో భాగంగా ఉండే క్షేత్ర పర్యటనలు చేసి, అవగాహన కల్పించాలనేది విద్యాశాఖ ఉదే ్శ్యం కావడంతో సమీపాన ఉన్న మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్‌ను సందర్శించారు. సైట్ ఇంజనీర్ నరేష్, ల్యాబ్ టెక్నీషియన్స్ పవన్, స్రవంతి, మహేష్ మరియు ఆఫీస్ సిబ్బంది విద్యార్థులకు నీటి శుద్ధి జరిగే విధానాన్ని వివరించారు. అనంతరం నీటిలో ఉండే మినరల్స్ శాతం ఉంటుందనే విషయంపై విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు మిషన్ భగీరథ వాటర్ పిల్టర్ ప్రాసెస్ అయ్యే విధానాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, అనిత, ఏదు కొండలు, కొండ్ల క్రిష్ణమూర్తి, అనిల్ కుమార్, బాలాజీ, బల్గూరి వేణు, రవి, అనిల్, ఖైరున్నీస బేగం పాల్గొన్నారు.

## ములుగు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**ప్రజాసంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్**

**ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :**
గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కారోబార్లను గ్రామపంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్, డిపీఓ కార్యాలయాల ముందు శనివారం సిబ్బంది ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్మికులకు సంఘీభావంగా ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చాలీచాలనీ జీతాలతో పనిచేస్తున్నారని, వీరిని పర్మినెంట్ చేయాలని ఆయన కోరారు. ములుగు జిల్లాకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం వెనుక పారిశుద్ధ్య కార్మికుల కృషి ఉందని ఆయన తెలిపారు.



# విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం

## - పాఠశాలల గుర్తింపు రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్



**జనగామ టౌన్, జూన్ 24 ప్రభాతవార్త :** విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వాటి గుర్తింపును రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం జిల్లా అధ్యక్షుడు సందీప్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ విద్యాహక్కుచట్టం పకడ్బందీగా అమలుపరచడం లేదని, జీవో నంబర్ 01ప్రకారం అధిక ఫీజులు వసూలు చేయవద్దని, పాఠశాలల్లో ఎలాంటి పుస్తకాలు, యూనిఫామ్స్ అమ్మకూడదన్నారు. జీవో నంబర్ 91సెక్షన్ 8(1) ప్రకారం ఐఐటీ ఒలంపియాడ్ టెక్నో అని పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు డీఎఫ్ఆర్సి కమిటీ లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. జిల్లా విద్యాశాఖాధికారి, కలెక్టర్ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. విద్యార్థులను మోసం చేస్తే పేద విద్యార్థుల తల్లిదండ్రులను పీడిస్తున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దయ్యేవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఒకవైపు విద్యాహక్కు చట్టం పటిష్టంగా అమలు చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేస్తే పాఠశాలల్లో నోట్‌బుక్స్, ఏరకమైన పాఠ్యపుస్తకాలు అమ్మకూడదని చెబుతున్నా వాటిని పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను, జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం నోరుమెదపక పోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. జిల్లాలో ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకునేందుకు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా విద్యను వ్యాపారం చేస్తూ పేద విద్యార్థుల దగ్గర నుంచి అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తూ లక్షల కోట్ల వ్యాపారం చేస్తున్నారని, ప్రైవేటు విద్యాసంస్థలపై పర్యవేక్షణ చేయకుండా కనీసం పట్టించుకోని విద్యాశాఖ అధికారులపై చరయలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పట్టనంలో ఉన్న పలు పాఠశాలల ముందు పుస్తకాలు, యూనిఫాం అమ్మకూడదని ధర్నా చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్‌కు మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, వికాస్, విజయ్, మహేందర్, అజయ్ పాల్గొన్నారు.

జనగామ వార్త

# ఎంఈవో ఆఫీస్ ముట్టడించిన ఏబీవీపీ విద్యార్థులు

## - ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారించాలని డిమాండ్



**జనగామ, జూన్ 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనగామ పట్టణంలోని ఎంఈవో కార్యాలయం ముందు 350మంది విద్యార్థులతో ఎబీవీపీ నాయకులు శనివారం ముట్టడించారు. ఈసందర్భంగా ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసి తమ రాజకీయ పబ్బం గడుపుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టులను భర్తీచేయాలన్నారు. తెలంగాణలో సుమారు 596మండాలకు 578మండల విద్యాధికారులు లేరంటే తెలంగానలో విద్య ఎంత ధ్వంసమైందో దీనిని బట్టి అర్థమవుతుందని విమర్శించారు. 15వేలకు పైగా ఉపాధ్యాయల పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయ పోస్టులు ఎందుకు భర్తీ చేయడంలేదో తెలుపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం టాయిలెట్లు, వసతులు లేకపోవడం ప్రభుత్వ పాలనకు అద్దం పడుతుందని అన్నారు. రాష్ట్రంలో మూసివేసిన 8624పాఠశాలలను పునః ప్రారంభించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా కార్పోరేట్ ప్రైవేటు పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులు దోపిడి చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుంది తప్ప ఇప్పటివరకు ఒక్కపాఠశాలపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ విక్రయిస్తున్నా ప్రభుత్వ అధికారులు వాటాలు తీసుకుంటున్నారు తప్ప పాఠశాలలపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని స్కూల్ ఎడ్యుకేషన్ ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపు నిచ్చారు. ఈ బంద్‌కు అందరు సహకరించాలని ఏబీవీజీ నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ కార్యవర్గ సభ్యులు పొన్నాల రమేష్,తోట హృతిక్‌సాయి, నరేష్, వంశీ, ఉమేష్, భానుప్రకాష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పాడికౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**జనగామ, జూన్ 24 ప్రభాతవార్త :** ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసి అవహేళన చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై కేసునమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని అలాగే పార్టీనుంచి ఎమ్మెల్సీ చీఫ్ పదవులనుంచి తొలగించాలని జనగామ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, కన్వీనర్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో ఎమ్మెల్సీ పాడికౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అగ్రకులానికి చెందిన కౌశిక రెడ్డి ముదిరాజులు, బహుజన బిడ్డలంటే చిన్నచూపు ఉందని అన్నారు. ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసి అవహేళన చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై కేసునమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని అలాగే పార్టీనుంచి ఎమ్మెల్సీ చీఫ్ పదవులనుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చిక్కుడు రాములు, రేఖరాజు, నీలరాజు, లక్ష్మణ్, గోవర్ధన్, పిట్టల సత్యం, సురేష్, సత్యనారాయణ,కుమార్, సంపత్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ముదిరాజులకు క్షమాపణ చెప్పాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 24 ప్రభాతవార్త :** హుజురాబాద్‌లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి జీఎస్ ఆర్ జర్నలిస్టు అజ య్ ముదిరాజును అసభ్య పదజాలంతో తిడుతు ముదిరాజు జాతిని అవమానపరుస్తు ముదిరాజ్ జాతిని అవహేలన చేసి దాడిచేసినందుకు నిరసనగా డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై మత్స్య పారిశ్రామిక సొసైటీ ఘన్‌పూర్ అధ్యక్షుడు మునిగెల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముదిరాజులంతా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అగ్రకులానికి చెందిన కౌశిక్‌రెడ్డి ముదిరాజులు, బహుజన బిడ్డలంటే చిన్నచూపు ఉందని అన్నారు. అందుకే అహంకారంతో ముదిరాజు జర్నలిస్ట్ అజయ్‌ని దుర్భాషలాడాడని మండిపడ్డారు. ఈవిషయమై సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని కోరారు. కౌశిక్‌రెడ్డి యావత్ బీసీ, బహుజన, ముదిరాజ్ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల కౌశిక్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్రంలో తిరగనియ్యకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మునిగెల రాజు, యువజన సంఘం మాజీ అధ్యక్షుడు పెసరు సారయ్య, గ్రామ అధ్యక్షుడు గోనెల ఉప్పలయ్య, మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్, వెంకన్న, రమేష్, రాజు, లింగం, రమేష్, రాఉ, కుమార్, మధు, మహేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



**జఫర్‌గడ్, జూన్ 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని తిడుగు జిల్లా పరిషత్ పాఠశాలను తమ్మడపల్లి జి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించేటప్పుడు, ఎట్టి పరిస్థితుల్లో సెల్‌ఫోన్‌లు వాడరాదని సూచించారు. పిల్లలకు చెప్పబోయే పాఠ్యాంశానికి ముందుగా వాటి బేసిక్స్ అందిస్తూ పాఠ్యాంశాలను బోధించాలన్నారు. విద్యార్థులకు మాథ్స్ సబ్జెక్ట్‌లోని నంబర్ సిస్టమ్, ఫ్రాక్షన్స్ టాపిక్‌లపై అవగాహన కల్పిస్తూ పాఠ్యాంశాలను బోధించారు. అలాగే ఆఫీసు రిజిష్టర్లను తనిఖీచేఇ పాఠశాలకు కు సంబంధించిన మౌళిక వసతులపై చర్చించారు. మన ఊరు మనబడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక వసతుల సమస్యలు తీరిపోతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఉన్న అవకాశాలను చక్కగా సద్వినియోగం చేసుకుని భవిసనయత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు పాఠశాలలోని విద్యార్థులకు నీటివసతి కల్పించేందుకు గాను తిడుగు గ్రామ జడ్పీ హైస్కూల్‌కు జిల్లా పరిషత్ నిధులనుంచి రూ.1.50లక్షలు, తమ్మడపల్లి జి గ్రామ జడ్పీ హైస్కూల్‌కు రూ.2లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సదానందం, సీతారామయ్య, సర్పంచ్ చందా స్వప్న, భాస్కర్, మండల రైతు కోఆర్డినేటర్ కడారి శంకర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చిలువేరు శివయ్య, మండల యూత్ అధ్యక్షుడు చేతన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



**రఘునాథపల్లి, జూన్ 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు శాగ కైలాసం అన్నారు. శనివారం మండలంలోని జాఫర్‌గూడెం గ్రామంలో ప్రైవేటు పాఠశాల వాహనాన్ని ఆపుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పనితీరు, నాణ్యమైన విద్యబోధనపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సన్నబియ్యంతో మధ్యాహ్నభోజనం, ఉదయం రాగిజావా, ఉచిత పుసనతకాలు, రెండుజతల దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకో వడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజు, ఉపసర్పంచ్ స్వప్న, గ్రామ సెక్రెటరీ మధు, కారోబార్ భిక్షపతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్టేషన్‌ఘన్‌పూర్ వాసి జీడి ప్రసాద్‌కు సన్మానం



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర గోల్కొండ హ్యాండిక్యాప్ట్ ప్రధాన కార్యాలయంలో స్టేషన్‌ఘన్‌పూర్ వాసి, పంచకళా హ్యాండి క్రాఫ్ట్స్ అండీక్రాఫ్ట్ ఆర్టిసన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీడి ప్రసాద్ తెలంగాణరాష్ట్ర అవార్డు గ్రహీత కావడం తెలంగాణ రాష్ట్ర హస్తకళా అభివృద్ధి సంస్థ బొల్లం సంపత్‌కుమార్. డా.బుధప్రకాష్ జ్యోతి ఐఏఎస్ చేతుల మీదుగా శనివారం సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోల్కొండ హస్తకళా మాజీ మేనేజర్ రజాక్, మసుబ్, శ్రీపని, ఉష తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## అనుచిత వ్యాఖ్యలపై ముధిరాజ్ సంఘాల నిరసన

## ఎమ్మెల్సీ దిష్టిబొమ్మ దహనం చేసిన ముధిరాజ్ నేతలు



**వరంగల్ జూన్24 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముధరాజ్ జర్నలిస్ట్ అజయ్‌ను కిడ్నాప్ చేసి ముధిరాజ్ జాతిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా శనివారం ఖిలా వరంగల్ 37వ డివిజన్ తూర్పుకోటలో ముధిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముధిరాజ్ నేతలు మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డికి పాడె కట్టెరోజులు దగ్గర పడ్డాయని భేషరతుగా ముధిరాజ్ సంఘానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో ఏ గల్లీలో తిరగలేవని నీ అహంకారాన్ని తగ్గించి రాజకీయంగా సమాధి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముధిరాజ్ పెద్ద మనుష్యులు సిరబోయిన సారంగపాణి, ఎల్లయ్య, సుధాకర్, మేకల కుమార్, రమేష్, కిషోర్, పిట్టల కిరణ్, మొద్దు సూరయ్య, బోయిని రామస్వామి, ప్రసాద్, అల్లం కేశవ్, పెసరు కుమార్, గంగరబోయిన కోటి, జెటబోయని జనార్ధన్, నర్సింగం, కొలువుల శ్రీనివాస్, బంగారి రయాకర్, మొద్దు వేణు, సిరబోయిన సూరయ్య, బోళ్ల కిరణ్, గంగరబోయిన శ్రీనివాస్, సంగర బోయిన రామకృష్ణ, ఇప్ప సాంబరాజు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 36వ డివిజన్‌లో మహాజన్ సంపర్క్ అభియాన్

## ఇంటింటికి బిజెపి కరపత్రాలతో ప్రచారం



**వరంగల్ జూన్24 ప్రభాతవార్త:** భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొమ్మిది ఏళ్ల పాలన సందర్భంగా మహాజన సంపర్క్ యోజనలో భాగంగా శనివారం వరంగల్ తూర్పులోని 36వ డివిజన్‌లో వరంగల్ బిజెపి ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వేంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొని 149వ భూత్‌లో ఇంటింటికి బిజెపి కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ప్రధని నరేంద్ర మోడీ పరిపాలనలో బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో తెలంగాణలో ప్రభుత్వం డాంబికాలు కొడుతూ గొప్పలు చెప్పుకు తిరుగుతుందని అన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే ప్రపంచ దేశాలు గర్వించ దగ్గ గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోడీ లాంటి నాయకులు వారి పరిపాలన ఎంతో అవసరమని అన్నారు. తెలంగాణలో ప్రతి కుటుంబానికి పేదలకు అన్ని వర్గాలకు ఏదోఒక రకంగా కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ది పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దుస్సా శ్రీధర్, కార్యదర్శి ఆకారపు శేఖర్, జోగు రాజేంద్రప్రసాద్, బంక రాజకుమార్, డివిజన్ ఐటి సోషల్ మీడియా కన్వీనర్ జోగు మధుకుమార్, కొండా మహేష్, సిద్ధ రాజు, గుండేటి రాజు, కిరణ్, చౌటపల్లి సాగర్, కొండి రాజు, గోపి డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా మహాజన్ సంపర్క్ అభియాన్

## ఇంటింటికి కరపత్రాల ప్రచారంతో బిజెపి శ్రేణులు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ జూన్24 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర బిజెపి ఆదేశాల మేరకు నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పాలనలో భాగంగా నిర్వహిస్తున్న మహాజన్ సంపర్క్ అభియాన్ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 32వ డివిజన్‌లో శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొని మాట్లాడుతూ కార్యకర్తలు బిజెపి శ్రేణులతో కలిసి 178వ బూత్‌లో కరపత్రాలు పంచుకుంటూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల మోడీ పరిపాలనలో బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా పక్కా ఇండ్లను, గృహాహాలకు కరెంట్ నల్లా నీరు, జన్ దన్ ఖాతాలు, ప్రధానమంత్రి స్వనిధి యోజన పథకం, వీధి వ్యాపార రుణాలు, ప్రధాన మంత్రి కిసాన్ యోజన, ఫసల్ భీమా, కిసాన్ క్రెడిట్ కార్డ్, నారీ నారాయణీ మహిళ సాధికారిత, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, స్టాండ్ ఆఫ్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, కరోన టీకా దోస్ ఇలా ప్రతి కుటుంబానికి పేదలకు అన్ని వర్గాలకు ఏదోఒక రకంగా లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతరాజు స్వరూప, స్వాతి, రేణుక, కమల, కవిత, వివేక్, భవ్య, డివిజన్ బూతు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మృతుని కుటుంబానికి 2లక్షల ఎక్స్‌గ్రేసియా

## అందజేసిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**హసన్‌పర్తి జూన్24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన ముస్కుపెంటు ఇటీవలే ఉపాధిహామీ పథకం పనిలో వడదెబ్బతో మృతి చెందాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేసియా 2లక్షల చెక్కును శనివారం బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మృతుని బార్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. అనంతరం సిద్ధాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతపాక సునీత, జడ్పిటిసి రేణుకుంట్ల సునీత, ఎంపిడివో రామకృష్ణ, వైస్ ఎంపిపి బండా రత్నాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ జక్కు రమేశ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బండి రజినికుమార్, మండల సర్పంచులు ఫోరం అధ్యక్షులు పునరు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జనగాని ధనలక్ష్మి కిరణ్, ఉపసర్పంచ్ చీకటి రమేశ్, నాయకులు తాబేటి మహేష్, వార్డు సభ్యులు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

## సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు



**ఎల్కతుర్తి జూన్24 ప్రభాతవార్త:** మండలంలోని సూరారం గ్రామ పంచాయితీ పరిధిలోని గుడిబండ పల్లెలో నిర్మించుకున్న గుడిసె వాసులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలలుగా ఇండ్లు లేని నిరుపేదలు ఎండనక వాననక గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని అన్నారు. ధామెర తహశీల్దార్ రియాజ్ గుడిసెలను పర్యవేక్షించారని ఆన్‌లైన్‌లో నమోదు కూగా చేసుకున్నారని ధరకాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు నిమ్మల మనోహర్, అంబాల పట్నం స్వామి, సూర మొగిళి, మర్రిపెల్లి తిరుమల, పోచయ్య విజయ తదితరులు పాల్గొన్నారు.

# జయగిరి గ్రామంలో కాంగ్రెస్ బూత్ కమిటీలు



**హసన్‌పర్తి జూన్24 ప్రభాతవార్త:** వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగళ్లపల్లి తిరుపతి రెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పుట్ట తిరుపతిలు మండలంలోని జయగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బూతు కమిటీలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ తొమ్మిది ఏళ్ల పాలనలో ధనిక రాష్ట్రం అప్పుల పాలైందని రాష్ట్ర సాధనలో సబ్బండ వర్గాల ప్రజలు ప్రాణాలకు తెగించి రాష్ట్రం సాధిస్తే కెసిఆర్ కుటుంబం మాత్రమే అధికారంతో పాటు లక్షల కోట్ల రూపాలు సంపాదించు కుందని అన్నారు. మరోసారి కెసిఆర్ పాలన వస్తే తెలంగాణలో సామన్యుడు ఇతర రాష్ట్రాలకు వలస పోవాల్సి వస్తుందని అంతగా దోపిడకి గురి కావాల్సి వస్తుందని తెలిపారు. తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని లేకుంటే జుట్టుకో లక్షన్నర అప్పులు మోయాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రబాకర్, ఉపాధ్యక్షులు నన్నెబోయిన సుబాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జనగాని సంతోష్, బిసి సెల్ అధ్యక్షులు పిట్టల రాజ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణుకుంట్ల ప్రవీణ్, యూత్ అధ్యక్షులు తోకల సురేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు దండెబోయిన రవి, సీనియర్ నాయకులు గీకురు గుట్ట స్వామి, రేణుకుంట్ల అశోక్, పల్లె దయాకర్, ఆలేటి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**మల్లాపూర్ – ప్రభాతవార్త :**

లయన్స్‌క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్లాపూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముత్యంపేట గ్రామంలో నేడు నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చూపులో లోపాలు ఉన్నవారికి వైద్యులచే పరీక్షలు చేయించి మోతె బిందు(కంటిలో శుక్లాలు) ఉన్నవారిని గుర్తించి ఆపరేషన్ అవసరమున్నచో వెంటనే రేకుర్తికి ఉచిత బస్సు సౌకర్యంతో తీసుకెళ్ళి ఉచితంగా ఆపరేషన్ చేయించనున్నట్లు తెలిపారు. అలాగే పెషెంట్ వెంట ఉన్న ఒక్కరికి పెషెంట్‌తో సహ భోజన వసతి, మరుసటి రోజు ఉచిత రవాణా సౌకర్యంతో ఇంటికి చేర్చనున్నట్లు తెలిపారు. లయన్స్‌క్లబ్ సేవలను పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**మల్లాపూర్ – ప్రభాతవార్త :**

మల్లాపూర్ మోడల్ స్కూల్‌లో జువాలజి(పిజిటి)1, బోటనీ(పిజిటి)-1, కామర్స్ (పిజిటి)-1, తెలుగు(పిజిటి)-1, తెలుగు(టిజిటి)-1, హిందీ (టిజిటి)-2 పోస్టులకు గంటల ప్రతిపాదికన బోధించుటకు అర్హులైన ఉపాధ్యాయులు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎండి ఆలీమోద్దిన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ఈనెల 27లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## కొత్త పాస్‌బుక్‌లు పొందిన వారు రైతుబంధు పొందడానికి దరఖాస్తు చేసుకోవాలి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్ మండలాలకు చెందిన రైతులు కొత్తగా పాస్‌బుక్‌లు పొందిన వారు రైతు బంధు పథకం 2023 వానాకాలం సీజన్‌కు జూన్ 19వ తారీఖు లోపల పట్టాపాస్‌బుక్‌లు పొందిన రైతు సోదరులు వారి వారి మండలాల పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి లాగిన్‌లలో వచ్చి ఉన్నందున సంబంధిత రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి తమ ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, పట్టాపాస్‌బుక్ జిరాక్స్, రైతు బంధు దరఖాస్తు ఫారంతో సంప్రదించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని హుజురాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు జి సునీత శనివారం ఒక ప్రకటనలో తెలియజేసారు. జూలై 3, 2023లోపు తమ దరఖాస్తులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. గతంలో రైతుబంధు పథకంలో అర్హులైన వారు తమ అకౌంట్ సమస్య ఉండి, కొత్త బ్యాంకు అకౌంట్‌కి మార్చుకోదలుచుకుంటే వారి వివరాలను సంబంధిత అధికారి వద్ద నమోదు చేసుకోవాలని డివిజన్ పరిధిలోని రైతులకు ఎడిఎ సునీత తెలిపారు.

## పాడికౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**కోనరావుపేట,ప్రభాతవార్త**

ముదిరాజ్‌ల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడికౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.శనివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో పాడికౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, మాట్లాడారు. ముదిరాజ్‌ల మనోభావాలు దెబ్బతినేలా వాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి వెంటనే బేషరత్‌గా క్షమపాన చేపాల్సని డిమాండ్ చేశారు. అదేవిధంగా అసభ్య పదాజాలాలతో ముదిరాజ్‌లను కించపరిచిన కౌశిక్‌రెడ్డిని రానున్న రోజుల్లో గ్రామాల్లో తిరుగన్విమన్నారు. సీఎం కేసీఆర్ ముదిరాజ్‌ల సంక్షేమం కోసం పాటుపడుతుంటే, కౌశిక్‌రెడ్డి మాత్రం ఇలాంటి వాఖ్యలు చేయడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నబోయిన సురేష్,బాబు, వెంకటేష్, అభిషేక్, సంజీవ్,వెంకటేష్, ప్రశాంత్,శ్రీకాంత్,అఖిల్‌లు ఉన్నారు.

# ముదిరాజ్‌లపై కౌశిక్‌రెడ్డి అనుచిత వాఖ్యల పట్ల నిరసన

**ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :**



పాడి కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లపై చేసిన అనుచిత వాఖ్యల పట్ల శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ నాయకులు, యూత్ ఆధ్వర్యంలో పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ కాలోజి టివి జర్నలిస్ట్ అజయ్ ముదిరాజ్‌ను పాడి కౌశిక్‌రెడ్డి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తూ అజయ్‌కుటుంబానికి అండగా యావత్ ముదిరాజ్ జాతి అండగా ఉంటుందని తెలియజేస్తూ అసహ్య వాఖ్యలు చేస్తూ ముదిరాజ్‌లను కించపరచడం సరికాదన్నారు. తెలంగాణ ఉద్యమంలో మొదటి అనుచరుడు అయినటువంటి ముదిరాజ్ జాతికి చెందిన పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ అమరత్వంతో పాటు ఎంతో మంది ముదిరాజ్‌లు తమ ఆత్మ బలిదానాలు చేసుకున్నారాన్నారు. అలాంటి ముదిరాజ్‌లను కించపరిచే విధంగా మాట్లాడటం సమంజసం కాదని వెంటనే కౌశిక్‌రెడ్డి బహిరంగ క్షమాఫణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీనివాస్, పిట్టల వంశీ, గడ్డం మహేష్, బావులు, సబ్బని రవి, అక్షయ్, నరేష్, నేమూరి నరేంధర్, పిట్టల భూమేష్, పల్వాల ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష ఆర్థిక సాయం పథకం బిసిలోని అన్ని కులాలకు వర్తింపజేయాలి

### -తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుడి వినతి పత్రం అందజేత

**మల్లాపూర్ – ప్రభాతవార్త :**



ప్రభుత్వం అందించే లక్ష సాయాన్ని బిసిలోని అన్ని కులాలకు ఇవ్వాలని కోరుతూ కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డా.కుందారపు సాయికుమార్ మల్లాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈమేరకు సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం కెసిఆర్ ఎన్నికల కోసమే బిసి కులాలకు లక్ష సాయం ప్రకటించారాని ఆ సాయంలో కూడా షరతులు పెట్టి కొన్ని కులాలకే అంటూ జీవో విడుదల చేసి 80శాతం బిసిలకు తీవ్ర అన్యాయం చేశాడాని దుయ్యబట్టారు. సిఎం కెసిఆర్ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకే ప్రలోభాలకు తెరలేపి అత్యధిక ఓటర్లు గల బిసిలను వంచించడాని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కుట్రలను ప్రజలు, యువత గమనిస్తున్నారాని సరైన సమయంలో బిఆర్ఎస్‌కు, సిఎం కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెబుతారాని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం లక్ష సాయాన్ని బిసి కులాలన్నింటికి ఎలాంటి షరతులు లేకుండా అందజేయాలని డిమాండ్ చేశారు.

# వర్షాలు కురవాలని దేవతామూర్తులకు జలాభిషేకం



**మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :**

మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని వివిధ గ్రామ దేవతామూర్తులకు గోదావరి జలాలతో అభిషేక ఉత్సవాలను శనివారం ఘనంగా గ్రామాభివృద్ధి కమిటి నిర్వహించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడి పంటలు, పశువులు అభివృద్ధి చెందాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని గోదావరి జలాలతో గ్రామంలోని దేవతామూర్తులకు జలాభిషేకం నిర్వహించే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గోదావరి నుండి తీసుకొచ్చిన జలాలతో డప్పు చప్పులతో రైతులు, మహిళలు, నాయకులు ఘనంగా ఊరేగింపుగా గ్రామాల్లోని వివిధ ఆలయాల్లోని దేవతామూర్తులకు జలాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలను జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు తొగిటి అంజయ్య, నూతుల రాజరెడ్డి, మంచాల శివ, అల్లూరి అరుణ్, భూమేష్, శేఖర్, రాజేష్, నరేష్, ముంజయ్య, యుగేంధర్, గంగారాం, పురోహితులు నంబి కిషన్‌శర్మ, మనోహర్ శర్మ, గోపాల కృష్ణశర్మ, నాయకులు, గ్రామస్థులు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘానికి నిధుల మంజూరు

### -హార్షం వ్యక్తం చేసిన ఎస్సీ కులస్తులు

**కోనరావుపేట,ప్రభాతవార్త**



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని ఎస్సీ కుల సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య తెలిపారు.శనివారం గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తులకు ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు నిధుల నుంచి రూ.3 లక్షల ప్రొసిడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా మల్యాల దేవయ్య మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలు అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. ఎనిమిదేళ్ల పాలనలో మునుపేన్నడు చూడని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం జరుగుతుందన్నారు. మంజూరైనా నిధులతో బ్యాలెన్స్‌గా ఉన్న వర్క్‌ను వెంటనే నిర్మాణం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్, మోహన్, తిరుపతి, సాగర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అందుగల మేది గ్రామంలో ఘనంగా గ్రామదేవత ప్రతిష్టాపన కార్యక్రమం



**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:** వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామపంచాయతీ అందుగల మేది గ్రామంలో గ్రామదేవత ప్రతిష్టాపన కార్యక్రమానికి గ్రామ యూత్, గ్రామపెద్దలు పిలుపు మేరకు హాజరై గ్రామదేవతలకు ఆంజనేయ స్వామికి సార్లమ్మకు పోచమ్మలకు గ్రామపెద్దల కోరిక మేరకు పాలకాయ కొట్టి మొక్కడం జరిగింది. ఈ బొడ్రాయి ప్రతిష్టాపన సందర్భంగా యువత కోరిక మేరకు 30 టీ షర్ట్స్ బహుకరించడం జరిగింది. శనివారం హనుమాన్ టెంపుల్ అభివృద్ధి కొరకు గ్రామపెద్దలకు రూ.5వేలు చందా రూపంలో డిఎంహెచ్ఓ అప్పయ్య అందజేయడం జరిగింది. గ్రామపెద్దలు, యూత్ అధ్యక్షుడు వెంకటేష్ పాల్గొన్నారు. అనంతరం తిమ్మాపూర్ హెల్త్ వెల్నెస్ సెంటర్, లక్ష్మీదేవి పేట సబ్ సెంటర్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు, పట్టికను, మందుల యొక్క లభ్యతను అడిగి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా 27వ తారీఖు నుండి స్క్రీనింగ్ చేయబోయే సికిల్ సెల్ వ్యాధికి సంబంధించి ట్రైబల్ పిల్లలు త్వరగా ఆఫీసుకు పంపాల్సిందిగా రెండు సబ్సిడీల యూనియన్లకు ఆశాలకు ఆదేశించడం జరిగింది. అలాగే ఆశాలతో మీ గ్రామాలలో పరిశుభ్రతను పాటించమని దోమలు కుట్టకుండా పెరగకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ అప్పయ్య, తిమ్మంపేట ఏఎన్ఎం శోభ, లక్ష్మిరావుపేట ఏఎన్ఎం స్వర్ణలతలు, ఆశలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం

**-లబ్ధి దారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి -ప్రభుత్వ మార్గ దర్శకాలు తూచ తప్పకుండా పాటించాలి -నివేదికలు సిద్ధం చేయండి -సర్పంచులతో జరిగిన సమావేశంలో జెడ్పి చైర్పర్సన్ బడే నాగజ్యోతి**



**తాడ్వాయి ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందేలా చూడాలని ములుగు జిల్లా జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. శనివారం ఆమె తాడ్వాయి మండం మేడారంలోని ఐటీడీఏ అతిధి గృహంలో స్థానిక మండల సర్పంచ్లతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. రాబోయే రోజులలో దళిత బంధు, బీసీ బంధు, గృహ లక్ష్మీ వంటి సంక్షేమ పథకాలు ఖచ్చితంగా అర్హులైన ప్రతి వ్యక్తికి అందే విధంగా నివేదికలు సిద్ధం చేయాలని తాడ్వాయి మండల సర్పంచ్లకు సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎంపిక జరగాలన్నారు. రాష్ట్రంలోని అని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిన ఘనత కేవలం సీఎం కేసీఆర్కు మాత్రమే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాణిశ్రీ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గడ్డం అరుణ, మేడారం, వూరట్టం, నర్లాపూర్, బీరెల్లి, దామెరవాయి సర్పంచులు చీడం బాబురావు, గొంది శ్రీధర్, చిన్నక్క శివరాజ్, జాజ చంద్రం, నూశెట్టి సరిత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయురాలైన బాధితురాలికి శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చేయూత



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండలంలోని పసరా పంచాయతీ పరిధిలో గల మొద్దులగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇస్లావత్ బుచ్చమ్మ అనే వృద్ధురాలు ఇల్లు పూర్తిగా దగ్ధం అవడంతో ఇంట్లో ఉన్న వంట సామాగ్రి, బట్టలు మంచంతో సహా పూర్తిగా కాలి పోయి నిరాశ్రయురాలు అయ్యింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఇస్లావత్ బుచ్చమ్మ కూలికి వెళితే కానీ పూట గడవని పరిస్థితి నెలకొంది. ప్రక్కనే ఉండే స్థానికులు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్కు సమాచారం తెలియజేయగా వెంటనే స్పందించి శనివారం ఉదయం బాధితురాలిని కలిసి బాడిశ నాగరమేష్, ట్రస్ట్ సభ్యులు బియ్యం, నిత్యవసరాలు, రూ.4వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. గ్రామస్తులు శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, మునిగెల మహేష్, నరేష్, గుమ్మల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఉద్యమ సూర్యుడి జన్మదిన వేడుకలు



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** బిసి ఉద్యమ సూర్యుడు బీసీల హక్కుల సాధన కోసం గత ఆరు సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ జన్మదిన వేడుకలు వేములవాడ పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి కొక్కుల ప్రసాద్, బీఎస్పీ జిల్లా నాయకులు బడుగు లక్ష్మణ్, బీసీ సంఘం నాయకులు కొక్కుల దేవయ్య, వేముల శ్రీనివాస్, అల్లె నరేష్, నాగుల నరేందర్, ఇందూరు మహేందర్, వేముల నగేష్ పాల్గొన్నారు.

**పాలకుర్తి వార్త**

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** శనివారం కన్నాయిగూడెం మండలంలోని కంతణ పల్లి గ్రామ సర్పంచ్ చింత నర్సక్క అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి దశ దిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై వారి చిత్రపటం వద్ద నివాళులర్పించింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు ఎండి అఫ్సర్ పాషా, జెడ్పిటిసి నామ కరంచంద్ గాంధీ, వైస్ ఎంపీపీ బొల్లే భాస్కర్, ఎంపీటీసీ చిట్యాల శైలజ అరుణ్కుమార్, ఉప సర్పంచ్ సాంబ లక్ష్మి ప్రభాకర్, గుడ్ల దేవేందర్, ఉప సర్పంచ్, గడ్డం నగేష్, మాజీ ఎంపీటీసీ డబ్బ కట్ల శ్రీను, పల్ల లాచ్చా బాబు, గాయం రాజబాబు, దేపాక, నర్సింగ రావు, గడ్డం రవీందర్, దేపాక సత్యనారాయణ, నాగభూషనం విజయ్బాబు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క



**తాడ్వాయి ప్రభాతవార్త:** తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సారంపల్లి రాజిరెడ్డి తండ్రి సారంపల్లి ఉప్పల్రెడ్డి ఇటీవల మరణించగా శనివారం కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు, సహకార సంఘం డైరెక్టర్ అషాడపు మల్లయ్య, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్, సీనియర్ నాయకులు పురుషోత్తం నరసింహులు, మాజీ సర్పంచ్, గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్ధబోయిన శ్రీనివాస్, ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు పురుషోత్తం రమేష్, జగన్, సోమయ్య, నల్లమొక్క రవి తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎన్‌హెచ్ఆర్‌సి జాతీయ కౌన్సిల్ సమావేశం

*భూపాలపల్లి, జూన్24, ప్రభాతవార్త*



విజయవాడలో ఆదివారం జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ సమావేశం నిర్వహించటం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సబావత్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామి వెల్లడించారు. విజయవాడలో నిర్వహించే కౌన్సిల్ సమావేశంకు వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. జాతీయ చైర్మన్ సంపత్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఐల్నేని శ్రీనివాసరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుర్ర రమేష్ పాల్గొంటారని తెలిపారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో నిర్వహించే సమావేశంలో నీతి నిజాయితీగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న ఎన్‌హెచ్ఆర్‌సి సభ్యులకు అవార్డులను ప్రధానం చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తూముల శ్రీనివాస్, కూతురు రమణ, దుంప రాజు, బొద్దుల సంతోష్, రాజ్‌కుమార్, రమేష్, పరకాల సమ్మయ్యగౌడ్ పాల్గొన్నారు.

## వర్క్‌షాపును తనిఖీ చేసిన సింగరేణి జీఎం

*కోల్‌బెల్ట్, జూన్24, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి వర్క్‌షాపును జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ఏరియా వర్క్‌షాపులో ఉన్నటువంటి పనిముట్లను, యంత్రాల పనితీరును పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న సూపర్‌వైజర్స్, కార్మికులతో పనిచేసే క్రమంలో రక్షణ సూత్రాలను తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాపు డీజీఎం రామకృష్ణ, ఇంజనీర్లు వేణు, అరుణ్‌ప్రసాద్, రమేష్ పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

*భూపాలపల్లి, జూన్24, ప్రభాతవార్త*

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరేళ్ల జోసెఫ్ కోరారు. పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జోసెఫ్ మాట్లాడుతూ మోడి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానంను తీసుకువచ్చి విద్య ప్రవేటీకరణ, కార్పోరేటీకరణ, కాషాయికరణ చేయడానికి కుట్ర పన్నుతుందని ఆరోపించారు. విద్యార్థులకు స్ఫూర్తి అయిన పూలే, భగత్‌సింగ్, అంబేద్కర్, పెరియార్, నారాయణగురు వంటి జీవిత చరిత్రలను డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుండి తొలగించి బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చటం జరిగిందని అన్నారు. ఈనెల 26,27,28 తేదీలలో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి రాజకీయ సమావేశాలు జరుగుతున్నందున విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతుల పవన్, జంపాల పవన్, రాజేష్, గోలి లావణ్య, సాయి పాల్గొన్నారు.

## ఇంటింటికి బీజేపీ కార్యక్రమం

*భూపాలపల్లిరూరల్, జూన్24, ప్రభాతవార్త*

ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా శనివారం జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని రాంనగర్‌లో పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జీ కరివేద మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి 9 ఏళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమంను నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరించటం జరుగుతుందని వెల్లడించారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 22 నుండి 30 వరకు ప్రతి రోజు బూత్ పరిధిలోని 100 కుటుంబాలను కలవటం జరుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, నాయకులు బట్టు రవి, తుమ్మేటి రాంరెడ్డి, మండల రఘునాథ్‌రెడ్డి, పట్టెం తిరుపతి, శ్రీనివాస్, నాంపల్లి కుమార్, బూర పద్మ పాల్గొన్నారు.



## గ్రామపంచాయతి కార్మికుల నిరసన ర్యాలీ

*భూపాలపల్లిరూరల్, జూన్24, ప్రభాతవార్త*



న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శనివారం పట్టణంలోని హనుమాన్‌టెంపుల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు గ్రామ పంచాయతి కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 51 సవరించి మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతిలో పనిచేసే వారందరిని పర్మినెంట్ చేయాలని, ఎనిమిది గంటల పనివిధానంను అమలు చేయాలని కోరారు. ఏఐటియుసి, ఐఎఫ్‌టియు నాయకులు మద్దతు ప్రకటించారు.

## యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**-అధ్యక్షునిగా చీకట్ల సిరోజ్ గౌడ్**

*కాటారం, జూన్ 24, ప్రభాతవార్త*

మండలంలోని జాదరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని గుడూరు గ్రామ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షుడు చీమల సందీప్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి,, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుల ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ గుడూరు గ్రామ కమిటీని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు తెలిపారు.

అధ్యక్షునిగా చీకట్ల సిరోజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరు శశికుమార్, అరికెల శ్రీనివాస్, గుండ మహేష్, ఉపాధ్యక్షులుగా కోట రవి, ఎండి పాషా, దుర్గం బాపు, కార్యదర్శిగా అన్నాల సుమన్, సంయుక్త కార్యదర్శిగా దుర్గం శ్యాం రాజ్, కోశాధికారిగా ఆత్మకూరు, కార్యవర్గ సభ్యులుగా సంతోష్, రవి, మారుతి, మహేందర్, రమేష్, తిరుపతి, రాజేష్ తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, స్థానిక సర్పంచ్ రాజయ్య, గ్రామ అధ్యక్షుడు సదానందం, సీనియర్ నాయకులు మజీద్ ఖాన్, అనుమాల సంపత్, మహేష్, సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దానధర్మ ట్రస్ట్ దోమ తెరల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24:*



దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బుగ్గ, బుడుగుల గ్రామంలో దోమ తెరలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాల్లో 40 కుటుంబాలకు 120 దోమ తెరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన డీఎంఎస్(ఎలక్ట్రికల్) ఎస్.ఆనందవేల్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24:*

సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియాలో శనివారం డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ(ఎలక్ట్రికల్) ఎస్.ఆనందవేల్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కేపీయూజీ మైన్, అండర్‌గ్రౌండ్, ఓపెన్ కాస్ట్‌లోని సబ్ స్టేషన్లను సందర్శించి పరిశీలించారు. ఆయా గనుల్లో అన్ని పరికరాల నిర్వహణ, తీసుకుంటున్న భద్రతా జాగ్రత్తలు తనిఖీ చేశారు. విద్యుత్ పరికరాలు పరిశీలించారు. సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌పై అధికారులతో సమీక్షించారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్, జి.నాగేశ్వరరావు, జె.వెంకటరమణ, ఎం.నర్సి రెడ్డి, బి.వెంకటేశ్వర్లు, మధుబాబు, విజయ్‌పాల్, నబీ, సీవీ రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తప్పులు దొర్లిన ఓటు గుర్తింపుకార్డులను సరిచేసుకోండి

*అశ్వాపురం,జూన్24,ప్రభాతవార్త.*



తప్పులు దొర్లిన ఓటుగుర్తింపు కార్డులను సరిచేసుకునేందుకు ఇదే సరియైన అవకాశమని మండల ప్రజలకు తహశీల్దార్ ఎం.ఎ రాజు తెలిపారు. బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటి సర్వే చేపడుతున్నారని, లేదా గూగుల్ ప్లే స్టోర్‌లో ఓటర్ హెల్ప్‌లైన్ డౌన్‌లోడ్ చేసుకొని ఓటర్ ఐడి ద్వారా కుటుంబసభ్యుల ఓటు గుర్తింపు కార్డులను పరిశీలించుకోవచ్చని తెలిపారు. నూతన ఓటరు ఫారం 6కు పాస్‌పోర్ట్ ఫోటో,ఆధార్ కార్డు జిరాక్స్,స్టడీ సర్టిఫికెట్ జతచేసి స్థానిక బూత్ లెవల్ ఆఫీసర్లకు గాని తహశీల్దార్ కార్యాలయంలోగాని అందజేయాలని తెలిపారు.

# టిడిపి మానుకోట పార్లమెంట్ కమిటీని పునసమీక్షించాలి

మహబూబాబాద్, జూన్24, ప్రభాతవార్త

ఇటీవల ప్రకటించిన తెలుగుదేశంపార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ కమిటీని పునసమీక్షించి సీనియర్‌లకు తగిన ప్రాధాన్యత కల్పించాలని మానుకోట పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను కోరారు. శనివారం వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులతో కలసి టిడిపి రాష్ట్రపార్టీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌చంద్‌వ్యాస్ మాట్లాడుతూ.. తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ నియామకంపై కేవలం కొందరి నాయకులను పిలిచి వారి అభిప్రాయాలను తీసుకొని మాలాంటి సీనియర్ నాయకులను ఆహ్వానించకపోవడం బాధాకరం అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అంకితభావంతో నిబద్ధతతో పనిచేస్తూ పార్టీలో పదవి ఆశించకుండా పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా



ఉత్సాహంగా పాల్గొంటున్న తనలాంటి వారికి ప్రాధాన్యత లేని పదవి ఇవ్వడం అవమానకరమేనని, వాస్తవాలను పరిశీలించి కమిటీపై పునసమీక్ష చేసి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పునసమీక్ష చేసి సీనియర్‌లకు తగిన అవకాశం తప్పక ఇస్తానని హామి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాద్యక్షుడు కడారి ఐలయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు బొమ్మ వెంకటేశ్వర్, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల అధ్యక్షులు యేసేబోయిన ఎల్లయ్య, భీమానాయక్, మాజీ తెలుగురైతు అధ్యక్షుడు కొత్త రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ జీపుజాతను జయప్రదం చేయాలి

మహబూబాబాద్, జూన్24, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్ల, హెల్పర్‌ల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 16న ఆదిలాబాద్ నుండి ప్రారంభమైన జీపుజాత ఈ నెల 27న మహబూబాబాద్ చేరుకుంటుందని ఈ సందర్భంగా జరిగే సభలో అంగన్వాడీలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. శనివారం బి.సంపూర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజుతో కలసి మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు




అవుతున్నా అంగన్వాడీ సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని, దేశంలో విపరీతంగా ధరలు పెరుగుతున్నా దానికి అనుగుణంగా అంగన్వాడీ జీతాలు పెంచకపోగా బడ్జెట్ నుండి ఐసిడిఎస్‌కు 40శాతం నిధులు తగ్గించిందని విమర్శించారు. అనంతరం 25మందితో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ సలహాదారుగా గుగులోతు సరోజ, జిల్లా అధ్యక్షులుగా బెస్త సంపూర్ణ, ఉపాధ్యక్షులుగా తిరుపతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా స్నేహబిందు, సహాయ కార్యదర్శిగా స్వరూప, కోశాధికారిగా నీలాదేవితోపాటు 25మంది జిల్లాకమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో నాయకులు సుజాత, శివకుమారి, మంగమ్మ, ఉపేంద్ర, లలిత, శ్రావణి, పద్మ, అనురాధ, సరస్వతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్లు: రెడ్యానాయక్

మరిపెడ, జూన్24, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్ళని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని చోక్లతండా, కస్నాతండా, దుబ్బతండా, నేతావత్ తండా, బక్కరుప్లతండా, దట్నుతండాలతో పాటు పలు తండాల్లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు నామీద ఎంతో నమ్మకంతో ఓట్లు వేసినందుకు వారికి అందుబాటులో ఉండి సేవ చేసే నాయకున్ని నేనొక్కడినే అయినందున తిరికి నన్నే అధికమెజార్టీతో గెలిపిస్తారని



ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు సేవచేసే వారికే ఓట్లు వేస్తారు తప్పా వలసలు వచ్చిపోయే వారిని నమ్మరన్నారు. రాబోయే ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, మండలపార్టీ



అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి, చైర్మన్ సింధూరరవి, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి శారధరవీందర్, మాజి ఎంపిపి వెంకన్న, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి రఘు, నారెడ్డి సుదర్శన్‌రెడ్డి, దిగజర్ల శ్రీనివాస్, గంట్ల మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేలం పాటలను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, జూన్24 ప్రభాతవార్త:

దేవాదాయ దర్మదాయ శాఖ ఆద్వర్యంలో మండల పరిధి మర్రిగూడెం సమీపంలోని శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో సోమవారం నిర్వహించు వివిధ రకాల వేలంపాటలను ఆసక్తిగల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ నిర్వహణ అధికారి నందనం కవిత శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆలయ ఆవరణంలో కొబ్బరిచిప్పలు ప్రోగుచేసుకొను హక్కు, బొమ్మలు అమ్ముకొను హక్కు, స్వీట్లు, పేలాలు అమ్ముకొను హక్కు, కిరాణం, కూల్‌డ్రింక్స్ అమ్ముకొనే హక్కు, టెంట్ సామాగ్రి కిరాయి ఇచ్చుకొను హక్కు, కొబ్బరికాయలు అమ్ముకొను హక్కులను బహిరంగంగా వేలం పాటలు నిర్వహించబడునని పెర్కొన్నారు. ఇట్టి వేలంపాటలకు ఆసక్తిగల వారు తమకార్యాలయ నుండి పర్యవేక్షకులను పంపించి వినియోగించుకోవాలని పెర్కొన్నారు. దేవాదాయశాఖ ఉన్నతాధికారుల నిబంధనలకు లోబడి సదరు వేలంపాటలు నిర్వహించబడునని పెర్కొన్నారు.

## శ్రీజగన్నాథ రథయాత్రను విజయవంతం చేయండి

గార్ల, జూన్24 ప్రభాతవార్త:

ఖమ్మం పట్టణంలో సోమవారం అంతర్జాతీయ కృష్ణచైతన్య సంస్థ ఇస్కాన్ ఆద్వర్యంలో సోమవారం ఖమ్మం పట్టణంలో తొలిసారిగా నిర్వహించే శ్రీజగన్నాథ రథయాత్రలో అదిక సంఖ్యలో భక్తులు పాల్గొని దేవుని కృపకు ప్రాప్తులు కాగలని అంతర్జాతీయ కృష్ణచైతన్య సంస్థ స్థానిక భక్తులు బేతి సత్యనారాయణ శనివారం కోరారు. సోమవారం ఖమ్మం పట్టణంలో వర్తకసంఘం (కిన్నెరసాని థియేటర్) పొట్టిశ్రీరాములు రోడ్, గుంటి మల్లేశ్వరస్వామి ఆలయం కాలుఒడ్డు, మయూరి సెంటర్, పాతబస్టాండ్, వైరారోడ్, జడ్పిసెంటర్, ఇల్లందు క్రాస్‌రోడ్, ఐటిహబ్, జిల్లాకోర్టు, నాగార్జున ఫంక్షన్ ప్లాజా మార్గల ద్వారా శ్రీజగన్నాథ రథయాత్ర మద్యాహ్నం 12.30గం.ల నుండి సాయంత్రం 6గం.ల వరకు నిర్వహించబడుని పెర్కొన్నారు. ఈ యాత్రలో ఇస్కాన్ సంస్థ(నెల్లూరు) అద్యక్షులు హెచ్‌హెచ్ సుఖదేస్వామి మహరాజ్, జిబిసి చైర్మన్ ఇస్కాన్ (తిరుపతి) అద్యక్షులు హెచ్‌జి రేవతి రమణదాస్ ముఖ్యఅతిధులుగా పాల్గొంటారని, అధికసంఖ్యలో భక్తులు పాల్గొని దేవుని కృపకు ప్రాప్తులు కాగలరని కోరారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ప్రధాన కార్యదర్శిగా స్నేహబిందు

మహబూబాబాద్, జూన్24, ప్రభాతవార్త





తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. శనివారం సిఐటియు అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి ఉపేందర్‌ల ఆధ్వర్యంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేయగా సంఘం అధ్యక్షులుగా సంపూర్ణ, కోశాధికారిగా లీలాదేవిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘం బలోపేతానికి కృషిచేస్తామన్నారు.

## సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ ప్రారంభం



మహబూబాబాద్, జూన్24, ప్రభాతవార్త

తెలంగాణ వైద్యశాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్‌ను శనివారం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, హోంమంత్రి మహ్మద్‌అలీ, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు 18జిల్లాల్లో ఈ కేంద్రాలను ప్రారంభించినట్లు జిల్లా వైద్యశాఖ అధికారి హరీష్‌రాజు తెలిపారు. దీనిలో సూపర్‌స్పెషలిస్ట్ నియోనేటాల జిస్ట్‌చే 24గంటల పర్యవేక్షణలో ఈ సెంటర్‌లు పనిచేయడం జరుగుతుందన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి 28రోజుల వరకు ఏ చిన్న సమస్య వచ్చినా టాబ్‌లో ప్రత్యేక్షంగా బేబిని చూపించి వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. దీనివల్ల రిఫరెన్స్ తగ్గి నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా శిశుమరణాల రేటు తగ్గించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, జిల్లా ఇమ్యునిజేషన్ అధికారి డాక్టర్ రాజ్‌కుమార్, ఎస్ఎన్‌సియు నోడల్ అధికారి డాక్టర్ అయెషాబేగం, డిపివో రుక్ముద్దిన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్-4పరీక్ష వ్రాసే అభ్యర్థులు నిబందనలు పాటించాలి

మహబూబాబాద్, జూన్24, ప్రభాతవార్త

గ్రూప్-4 పరీక్ష వ్రాసే విద్యార్థులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి వివరాలు తెలుసుకొవాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జూలై 1 నిర్వహించే పరీక్షకు 14,207మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నందున 46కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని 9.45గంటల వరకే పరీక్ష కేంద్రం లోనికి అనుమతిస్తారన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో చుట్టుపక్కల 144సెక్షన్ అమల్లో ఉంటుందని, పరిసరాల్లో జీరాక్స్ సెంటర్‌లు మూసివేయించాలని ఆదేశించామన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి

మహబూబాబాద్, జూన్24, ప్రభాతవార్త

నకిలీ విత్తన ఎరువులను అరికట్టి నాణ్యమైన విత్తన ఎరువులను సరఫరా చేయాలని ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె బాబన్న కోరారు. శనివారం తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దారు ఇమ్మానియేల్‌కు వినతిపత్రం అందజేశారు. నకిలీ విత్తన ఎరువుల కంపెనలను గుర్తించి ముందస్తుగా ప్రకటించాలన్నారు. నకిలీ విత్తన కంపెనీల వలన రైతులు తీవ్రంగా మోసపోతున్నారని, కొత్తకొత్త కంపెనీల పేరుతో రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి రైతులకు ఉచితంగా విత్తనాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లాలు, కొలిపాక ఐలయ్య, భద్రు, కల్పన, దర్గయ్య, బిక్షపతి, యాకయ్య, వాల్య, జ్యోతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బగ్గుమన్న ముదిరాజ్‌లు

## –ఖబర్దార్ కౌషిక్‌రెడ్డి మా జోలికొస్తే ఊరుకోం

నెల్లికుదురు, జూన్ 24, ప్రభాతవార్త







ముదిరాజ్ బిడ్డ అజయ్‌కుమార్‌ను ఎమ్మెల్సీ కౌసిక్‌రెడ్డి అసభ్య పదజాలంతో తిట్టినందున నిరసనగా మండల కేంద్రంలో ముదిరాజ్ మండల సంఘం ఆధ్వర్యంలో కౌసిక్‌రెడ్డి పోటోతో కూడిన ప్లెక్సీకి చెప్పుల దండతో ర్యాలీ నిర్వహించి, దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్లు సంఘం మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు దస్స యాకన్నతో కలిసి మాట్లాడుతూ...ముదిరాజ్‌లను కించపర్చే విధంగా మాట్లాడటం మంచిపద్ధతి కాదన్నారు. ఇంతకు ముందుకు కూడ ఇలాగే నోరు జారిన సంగతి మరువలేదన్నారు. ఖబార్దార్ కౌషిక్‌రెడ్డి వెంటనే బేషరతుగా ముదిరాజ్‌లకు క్షమాపన చెప్పాలని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో గువ్వ శ్రీను, కోల సోమయ్య, కోల యాకయ్య, బత్తిని మల్లయ్య, ఇండ్ల వెంకన్న, కోల అనీల్, వజ్జాల యాదగిరి, ఇండ్ల శ్రీను, రావుల రమేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

### నర్సింహులపేటలో......

నర్సింహులపేట : ఎమ్మెల్సీ కౌసిక్‌రెడ్డిని వెంటనే భర్తరఫ్ చేయాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మంద వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ముదిరాజ్ జర్నలిస్టును కులం పేరుతో దూషించి అనుచిత వాఖ్యలకు నిరసనగా కౌసిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నినాదాలు చేశారు. వెంటనే బహిరంగ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజులు సుంకరి కృష్ణ, మంద సత్యం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి మూడు లక్షల రుపాయలు వెంటనే అందించాలని సిపిఎం నాయకులు ముషం రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆర్‌డివో కార్యాలయం ఎదుట అర్హులైన లబ్దిదారులు, సిపిఎం పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు అర్హులై ఉండి కూడా డబుల్ బెడ్ రూం రాని వారికి ఇంటి స్థలంతో పాటు నిర్మించుకోవాడానికి మూడు లక్షల రుపాయలు అందిస్తామని అధికారులందరు హామి ఇచ్చి మూడు నెలలు గడుస్తున్న అధికారులు పాలకులు ఇచ్చిన హామిని అమలు చేయకుండా పేద ప్రజల పట్ల నిర్లక్షణ దోరణి కనబుతుందని అన్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ కొరకు ఎంపిక చేసిన వాళ్లందరికి ఇంటి స్థలం ఇవ్వాలని ఇల్లు నిర్మించుకోడానికి మూడు లక్షలు అందించాలని లేని పక్షంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సూరం పద్మ, జిల్లా కమిటి సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, మోరా అజయ్, లక్ష్మణ్, రాజశేఖర్, సురేష్, తిరుపతి, బాలు, సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి మూల్యాంకన కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించండి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి సారి ఎస్ఎస్‌సి మూల్యాంకన కేంద్రంలో అన్ని మౌళిక వసతులను ఏర్పాటు చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్ డిమాండ్ చేశారు. శనివారం డిఈవో రమేష్‌కు సెంటర్‌లో మౌళిక వసతులు కల్పించాలని వినతి పత్రం అందించాలని అన్నారు. జిల్లా ఏర్పాటు తర్వాత ఎస్ఎస్‌సి మూల్యంకణ కేంద్రం కోసం 3సంవత్సరాల నుండి ప్రయత్నాలు చేయడం జరిగిందని అన్నారు. దూరం భారం తగ్గిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ యాజమాన్య హక్కులు కల్పించాలని సిఎంకు వినతి

**- తక్షణ చర్యలకు ఆదేశాలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలోని పెద్దపల్లి మండలం పాలితం రెవెన్యూ శివారు కాసుపల్లి, గోపయ్యపల్లిగ్రామాల రైతులు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో భూ యాజమాన్య హక్కులు కల్పించాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరారు. స్పందించిన సిఎం కెసిఆర్ రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ భూపాల్ రెడ్డిని ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే ఆయా గ్రామాల రైతులను సెక్రటరీ భూపాల్ రెడ్డికి కల్పించారు. గతంలో తొలగించిన పట్టాలను పునరుద్ధరించి పోయిన భూ యాజమాన్య హక్కులు కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సెక్రటరీ త్వరలో సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రైతుల పక్షాన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌రఘువీర్‌సింగ్, అడ్వకేట్ రమణారెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తులకు భూమిని కేటాయించాలి

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలో ముదిరాజ్ కుల సంఘం సభ్యులకు 10 ఎకరాల భూమిని కేటాయించాలని స్థానిక ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల బాబు నాయకులు మోతె బాబు, మోతె రాములు, కొండయ్య, లచ్చయ్య తదితరులు వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. ముదిరాజ్‌లం పండ్ల తోటలపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నామని తమకు పది ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తే ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.

# తొర్రూరు వార్త

## మా గల్లిరోడ్డును ఎందుకు వేయడం లేదు : మహిళలు

నెల్లికుదురు, జూన్ 24, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఎక్కడెక్కడో సిసి రోడ్డు వేస్తున్నారు..మేము ఎంత మొత్తుకున్నప్పటికి మా 22మీటర్ల రెండు రోడ్లను కలిపే లింక్‌రోడ్డును ఎందుకు వేయడం లేదని మండల కేంద్రానికి 5వ వార్డుకు చెందిన మహిళలు కాట్ల ఉత్తరమ్మ, గుండగాని లక్ష్మితోపాటు పలువురు ఆరోపిస్తూ, మాకు రోడ్డు వేసెవరకు ఈ రోడ్డుమీదుగా ఎవ్వరు వెళ్ళోద్దని కంపచెట్లతో దారిని మూసివేసి నిరసన తెలిపిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...మండల కేంద్రంలోని 5వ వార్డులో భస్టాండ్ నుండి మోడల్‌స్కూల్‌కు, అదే విదంగా బైపాస్ రోడ్డుద్వార మోడల్‌స్కూల్‌కు వెళ్ళే లింక్‌రోడ్డును కలిపే గ్రామంలో అతిచిన్న సుమారు 22మీటర్ల రోడ్డు నిర్మాణంను ఎన్నిసార్లు చెప్పినా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని చెప్పి, చెప్పి విసుకుచెందిన తాము రోడ్డుమూసి వేశామన్నారు. సిసిరోడ్డు లేకపోవడంతో మట్టిరోడ్డులో నీరు నిల్వఉండి దోమలు, ఈగలతో విష జ్వరాలు వస్తున్నాయన్నారు. గ్రామంలో భోనాల పండుగ వచ్చిందంటే ముత్యాలమ్మ గుడికి వెళ్ళె ప్రధాన రహదారికి ఈ లింక్ రోడ్డే ముఖ్యం అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిసిరోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

## మట్టి తరలిస్తున్న వాహనాల సీజ్

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని కన్నాల క్రషర్స్ వద్ద అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి, రవాణా చేస్తున్న వాహనాలను పాలకుర్తి తహశీల్దార్ సునీత సీజ్ చేశారు. శనివారం కన్నాల క్రషర్స్ వెనుక భాగంలో అక్రమంగా మట్టి తరలింపులో వినియోగిస్తున్న సూర ఎల్లయ్యకు చెందిన ప్రొక్లైన్, బసంతనగర్‌కు చెందిన ముత్యం రాము గౌడ్‌కు చెందిన టిప్పర్‌ను తహశీల్దార్ సునీత సీజ్ చేశారు. గత కొద్ది రోజులుగా ముత్యం రాము అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు దాడి చేసి వాహనాలను సీజ్ చేయడం జరిగింది. తదుపరి చర్యల కోసం వాహనాలను బసంతనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## కౌశిక్ రెడ్డి దిష్టి బోమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ముదిరాజ్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోక నిర్వహించి, కౌశిక్ రెడ్డి దిష్టి బోమ్మ దగ్ధం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ బిడ్డపై దుర్భుషలడాని కౌశిక్ రెడ్డి వెంటనే తోలగించాలని అన్నారు. కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే ముదిరాజ్ అధ్వర్యంలో అందోళన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడి అంతయ్య, రెడ్డబొయిన గోపి, చొక్కల రాము, పర్శు హన్మండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## గడప..గడపకు బిజెపి

తంగళపల్లి, ప్రభాతవార్త :

మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో ప్రధాని మోదీ 9 ఏళ్ల సుపరిపాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలపై గడపగడపకు తిరిగి ప్రజలకు కరపత్రాలు పంచుతూ 9090902024కు మిస్డ్ కాల్ ఇప్పించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరి బాబు, వేల్పుల మహేష్, గంగు సంపత్, మామిడి వేణు, బొద్దు ప్రశాంత్, రుద్ర ప్రశాంత్, రంజిత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# డైవర్షన్ రోడ్డుపై దిగబడుతున్న వాహనాలు

## అధికారులు పట్టించుకోవడం లేదంటున్న స్థానికులు





**గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త**

రోడ్డుపై ఉన్న పాత కల్వర్టు స్థానంలో కొత్త కల్వర్టు నిర్మాణంలో భాగంగా నిర్మించిన డైవర్షన్ రోడ్డు సరిగా లేని కారణంగా వాహనాలు దిగబడు తున్న పరిస్థితి మండలంలోని భూపతిపేట శివారులో నెలకొని ఉంది. కల్వర్టు నిర్మాణ సమ యంలో వర్షాలు కురిస్తే ఇబ్బందులు ఏర్పడ తాయని తెలిసి కూడా అందుకు అనుగుణంగా పనులు చేయని తీరుపై ఆ ప్రాంత వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని భూపతిపేట-గుంజేడు రోడ్డుపై భూపతిపేట శివారు కొత్తపల్లి సమీపంలో నూతనంగా బాక్స్ కల్వర్టు నిర్మాణ పనులు ఇటీవల చేపట్టారు. ఈ కల్వర్టు నిర్మాణానికి ఆర్అండ్‌బి శాఖ ద్వారా రూ.27 లక్షలు మంజూరైనట్లు గ్రామస్తులు తెలిపారు. కొత్తగూడ, గంగారం మండలాలకు వెళ్లే వారు, మార్గమధ్యంలోని గుంజేడు ముసలమ్మ జాతరకు వెళ్లే వారితో ఈ రోడ్డు ప్రతి నిత్యం రద్దీగా ఉంటుంది. పెద్ద సంఖ్యలో వాహనాల రాకపోకలు కొనసాగుతుంటాయి. కాగా పది రోజుల క్రితం కల్వర్టు నిర్మాణం ప్రారంభించగా ఆ సమయంలో పక్క నుండి మామూలుగా డైవర్షన్ రోడ్డు నిర్మించారు. ఈ మార్గంలో వాహనాలు తిరిగే సామర్థ్యానికి అనుగుణంగా డైవెర్షన్ రోడ్డు నిర్మాణంలో శ్రద్ధ చూపకపోవడంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్డు బురదమయంగా మారి వాహనాలు బురదలో కూరుకుపోతుండడంతో వాహనదారుల ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్రవాహనాలు కూడా స్కిడ్ అవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సరిగా లేని డైవర్షన్ రోడ్డు కారణంగా ఈ మార్గంలో నడుస్తున్న ఆర్టీసి బస్సు రాకపోకలు కూడా నిలిపివేసారని తెలిపారు. డైవర్షన్ రోడ్డు విశయంలో సంబంధిత కాంట్రాక్టర్‌ను ప్రశ్నిస్తే డైవెర్షన్ రోడ్డుకు నిధులు కేటాయించలేదని చెపుతుండగా ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడే ప్రయత్నం చేయగా వారు కనీసం ఫోన్ కూడా ఎత్తడం లేదని భూపతిపేట, వెంగంపేట వాసులు వాపోతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే పనులపై అధికారులు పట్టింపులేని ధోరణిని ప్రదర్శిస్తున్నారని ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కల్వర్టు నిర్మాణం దగ్గర ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డుపై గట్టి మొరం పోయించి వర్షం పడినా వాహనాలు దిగబడకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# బురదమయంగా గూడూరు బస్టాండ్



**గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త**

గూడూరులోని ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణం బురదమయంగా మారింది. మొన్నటి వరకు బస్టాండ్ ప్రాంగణంలో కొన్ని అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ రెండురోజులుగా కురుస్తున్న వర్షానికి ఇన్‌గేట్ సమీపంలో చిత్తడిగా మారింది. బస్టాండ్ ప్రాంగణం చుట్టూ కొత్తగా ప్రహరీ నిర్మించి ప్రాంణంలో కంకర, మొరంతో చదును చేసారు. అయితే బస్టాండ్‌లోనికి బస్సులు వెళ్లే దగ్గర సరిగా చదును చేయని కారణంగా అంతా బురదగా మారింది. దీంతో బస్సులు లోనికి వెళ్లని పరిస్థితి నెలకొంది. పట్టణ నడిబొడ్డున ఉన్న బస్టాండ్ ప్రాంగణంలోని బస్సులు వెళ్లని తీరుపై ఆరోపణలు తలెత్తిన నేపథ్యంలో రెండు మాసాల క్రితం ఆర్టీసి అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టారు. అప్పటి నుండి ఇక్కడ ఒక కం ట్రోలర్‌ను పెట్టి ప్రతి బస్సును బస్టాండ్‌లోనికి వెళ్లే విధంగా ఏర్పాటు చేసారు. అయితే బస్టాండ్ అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రాంగణం చదును చేసే క్రమంలో పది రోజుల క్రితం మొరం కుప్పలు పోసిన తర్వాత బస్సులు లోనికి వెళ్లడం నిలిపివేసారు. ఆ తర్వాత రెండు రోజులకు ప్రాంగణంలో రోలర్‌తో మొరం చదును చేయించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి బస్సులు లోనికి వెళ్లే చోట బురద కావడంతో బస్సులను మళ్లీ రోడ్డుపైనే నిలిపివేస్తున్నారు. ఇన్ గేట్ దగ్గర మొరం సరిగా చదును చేయించడంలో పట్టింపులేని ధోరణి ప్రదర్శించిన కారణంగానే ఇప్పుడు వర్షానికి బురదమయమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# అభివృద్దే అజెండాగా పని చేస్తున్న బిజెపి

**గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త**



కేంద్రంలో ప్రధాని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నదని బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి బానోతు భాస్కర్‌నాయక్ అన్నారు. మహాజన్ సంపర్ ్ౖక అభియాన్ పేరుతో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని తేజావత్‌రాంసింగ్ తండా పరిధిలో బిజెపి తొమ్మిదేళ్ల పాలనపై ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల కొరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.5లక్షల కోట్లు కేటాయించిందని అన్నారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉన్న బిజెపినే ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడ శరత్‌బాబు, బోడ కళ్యాణ్ పాల్గొన్నారు.

## రక్తహీనత పరీక్షలకు సహకరించాలి



**గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త**

జాతీయ శికిల్ సెల్ అనీమియా డిసీజ్ ప్రా గ్రాంను మండలంలో విజయవంతం చేసే దిశగా సహకరించాలని అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబు కోరారు. ఈమేరకు గూడూరులోని సిహెచ్‌సి ప్రాంగణంలో శనివారం మండలంలోని స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, వైద్య సిబ్బందితో నిర్వహించిన టాస్ ్ౖకఫోర్స్ సమావేశంలో వైద్యాధికారులు మాట్లాడారు. ఈనెల 27న ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అన్ని పాఠశాలల్లో అన్ని తరగతుల విద్యార్థులకు రక్తహీనతను గుర్తించే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తహీనత ఉన్నట్లు గుర్తించిన విద్యార్థులకు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపిడిఓ రోజారాణి కూడా మాట్లాడుతూ రక్తహీనత ఉన్న విద్యార్థులను గుర్తించేందుకు పాఠశాలలను సందర్శించే వైద్య సిబ్బందికి ఉపాధ్యాయులు సహకరించి వారికి కావాల్సిన ఏర్పాట్లు చూడాలని కోరారు. ఈ సమావేశంలో హెచ్ఇఓ లోక్యా, సూపర్‌వైజర్ గణేష్ పాల్గొన్నారు.

## పిహెచ్‌డి పొంది.. గురువును సత్కరించి..



**గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త**

ఉన్నత విద్యను అభ్యసించడంతో పాటు పిహెచ్‌డి పట్టాను కూడా పొందిన వ్యక్తి తన చిన్ననాటి గురువును గుర్తుకు తెచ్చుకొని సత్కరించిన సంఘటన మండలంలోని వెంగంపేటలో జరిగింది. గురుశిష్యుల బంధాన్ని ప్రతిబింబించే ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చిన్నఎల్లాపురం గ్రామానికి చెందిన బోడ రమేష్‌నాయక్ ఇదే మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతిలో జెపిఎస్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఆయన ఇటీవల కాకతీయ యూనివర్సిటీ నుండి పిహెచ్‌డి పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నాడు. ఈ ఆనందంలో తనకు చిన్ననాట విద్యాబుద్ధులు నేర్పిన గురువు మండలంలోని వెంగంపేట గ్రామానికి చెందిన కుందూరు శోభన్‌రెడ్డిని గుర్తుకు తెచ్చుకున్నాడు. ఈ క్రమంలో శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి శోభన్‌రెడ్డిని శాలువాతో సన్మానించి, మిఠాయిలు తినిపించి తన గురుభక్తిని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కట్ల విష్ణు, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను అరెస్టు చేయడం ప్రజాస్వామికం

**కేసముద్రం, జూన్ 24, ప్రభాతవార్త**

ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేసూ ్త మండలంలోని నారాయణపురం నుండి హైదరాబాద్ సిసిఎల్‌ఏ కార్యాలయానికి వెళుతున్న రైతులను కేసముద్రం పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని రైతులు ఆవేదన వ్యక ్తం చేసారు. నారాయణపురం గ్రామంలో కొందరికి ఇటీవల పట్టాపాసుపుస్తకాలు జారీ చేసారని కాగా రైతుబంధు, రైతుబీమా కొరకు శుక్రవారం ధరఖాస్తులు చేసుకునే ప్రక్రియను వ్యవసాయశాఖ పోర్టల్ ద్వారా చేపట్టగా పూర్తి స్థాయిలో పట్టా పాస్‌బుక్స్ జారీ కాకపోవడం వల్ల రైతులందరికీ రైతుబంధు, రైతుబీమా అమలు కొరకు ధరఖాస్తులు చేసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. గ్రామంలో ఇంకా 75 శాతం మంది రైతులకు పట్టాపుస్తకాలు రాకపోవడంతో ఆ విశయంపై హైదరాబాద్‌లోని సిసిఎల్‌ఏ కార్యాలయ అధికారులకు విన్నవించుకునేందుకు వెళుతుండగా పోలీసులు అరెస్టు చేసారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాలని డిమాండ్ చేసారు.

# విచ్చలవిడిగా మట్టి అక్రమ రవాణా దందా

### చెరువు శిఖం, పట్టా భూములను వదలని అక్రమార్కులు భారీగా అక్రమ తవ్వకాలు, వెంచర్లకు మట్టి రవాణా, మామూళ్ల మత్తులో పట్టించుకోని సంబంధిత అధికారులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ నగర శివారు ప్రాంతం అలాగే చుట్టు పక్కల గ్రామాల శిఖం పట్టా భూములలో జెసిబిలతో యదేచ్ఛగా మట్టి అక్రమ రవాణా రాత్రి పగలు తేడా లేకుండా భారీ వాహనాలతో మట్టి తరళింపు నిబంధనలకు తూట్లు పొడుస్తూ వాల్టా చట్టాన్ని మంగళం పాడుతూ బహిరంగంగా మట్టి అక్రమ రవాణా జరుగుతున్నాయి. కళ్లెదుటే దోపిడి జరుగుతున్నా ప్రేక్షక పాత్ర పోషిస్తున్న సంబంధిత ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు. తవ్వుకున్నోల్లకు తవ్వుకున్నంత అన్నట్టుగా చెరువులు,కుంటలను మట్టి దొంగల అడ్డాలుగా మార్చుకొని లక్షల్లో డబుల్లు సంపాదిస్తున్నారు.రాత్రి పగలు తేడా లేఉండా సహజ వనరులను కొల్లగొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. జేసివి, ట్రాక్టర్ల సహాయంతో ఎండాకాలాన్ని అక్రమ సంపాదనకు వినియోగించుకుంటున్నారని ఈ పాపంతో కొంతమంది ప్రజా ప్రతినిధులు అధికారులుగా భాగం ఉందని బహిరంగంగా ఆరోపణలు వినబడిన చర్యలు లేకపోవడంతో మట్టి అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.భారీ టీప్పర్లు,ప్రోక్లైనర్లతో ఇటుకబట్టీలకు తరలించినా కళ్ళముందు ఇంత జరుగుతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం ఆశ్చర్యం కలిగిస్తున్న అంశం.మట్టిని బహిరంగంగానే తరలించినా.ఫిర్యాదులు పై స్పందించి వాహనాలను పట్టుకొని నిమిషాల్లో విడిపించడం మరో విస్తుగోలిపే విషయం.ఈ ఏడాది దాదాపు కోట్ల రూపాయల విలువైన మట్టి అక్రమంగా తరలించబడింది అనేది బహిరంగ సత్యం.నగర శివారులు,మండలంలో దాదాపు పదుల సంఖ్యలో గ్రామాల్లోని చెరువు కుంటల్లో అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నా కేసుల నమోదు కాకపోవడంతో అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా గ్రేటర్ నగర శివారు ప్రాంత శివార్లలోని గ్రామాలైన పైడిపల్లి, సిద్ధాపురం, అర్వపెల్లి, బైరాన్ పల్లిఓని పట్టా భూములను చెరువు శిఖం అలాగే ఔటర్ రింగ్ రోడ్డు ఆనుకుని ఉన్న శ్యామల చెరువు శిఖం నుండి అలాగే గ్రామాలలో స్థానిక రైతులను తప్పుదోవ పట్టిస్తూ లావుని పట్టా భూములను వదలకుండా యెదేచ్ఛగా ఎటువంటి అనుమతులు లేకుండా సారవంతమైన పంట భూముల నుండి కొంతమంది దళారులు అధికారుల అండదండలతో అక్రమ తవ్వకాలు జరిపి గత కొంతకాలంగా బహిరంగంగా పగలు ట్రాక్టర్లతో,రాత్రి వేళల టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నప్పటికి సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.ముఖ్యంగా సిద్దాపురం శివారులో ఉన్న పంట పొలాల నుండి జెసిబిల సహాయంతో పగలు ప్రభుత్వ ఉద్యోగంతో పాటు మరి కొందరు వ్యక్తులు అక్రమంగా



మట్టిని భారీ ఎత్తున రవాణా చేస్తూ ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలు,నగర శివారులో ఉన్న ఖరిదైన అధికార,అనధికార వెంచర్లలకు మట్టిని ట్రాక్టర్‌కు సుమారు 1300 నుండి 1500 అదే టిప్పర్ అయితే సుమారు 6000 నుండి 7000 వరకు వసూలు చేసుకుంటూ లక్షలలో అక్రమంగా సంపాదనతో అతి అమాయకంగా కనిపిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానికంగా గుసగుసలు వినపడులున్నాయి.ఈ అక్రమ రవాణాల్లో సంబంధిత అధికారులను కూడ భాగస్వాములను చేస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతుంది.అంతేకాకుండా రైతులకు మాత్రం ట్రిప్పుకు కేవలం 300 రూపాయల ఇవ్వడం అంతేకాకుండా ఎంతో చాకచక్యంగా ఒక్కో ట్రిప్పు పేరు మీద అధికారుల పేర్లు వాడుకుంటూ ఇతరులకు కూడా ఇస్తున్నామనే నెపంతో దాదాపు 100 నుండి 150 రూపాయల వరకు రైతులకు,ట్రాక్టర్ యజమానులకు కోత పెడుతున్న మట్టి మాఫియా అక్రమార్కులు.అనుమతులతో ప్రభుత్వానికి రావలిసిన ఆదాయానికి గండి కొడుతూ దళారులు మట్టి అక్రమ రవాణాకు మద్దతుగా నిలుస్తున్న సంబంధిత వ్యక్తులు,అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు,ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా ఇరిగేషన్, ఆర్డీవో, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నగర,గ్రామ శివారులలో మట్టి మాఫియాను పెంచి పోషిస్తున్న అక్రమ దళారులపై ఉక్కు పాదం మోపాలని సంబంధిత రెవిన్యూ అధికారులను ఎప్పటికప్పుడు పోలీసుల సహాయంతో పర్యవేక్షణ చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ పంధా ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో చెరువు శిఖం ఉనికి ప్రశ్నార్థకంగా ఇటు పట్టా భూములు సారం కోల్పోయి భీడు భూములగా మిగిలిపోయే అవకాశం ఉందని ప్రస్తుత పరిస్థితుల్లో సహజ వనరుల సంరక్షణ ఉద్యోగంలా కాకుండా బాధ్యతగా భావించే నిజాయితీ గల ఆఫీసర్లు కరువైనారని ప్రజలు భావిస్తున్నారు.





## శ్రీవారిని దర్శించుకున్న చీఫ్‌విప్

**ప్రభాతవార్త- హన్మకొండ:**

తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కుటుంబ సమేతంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలలో అడుగుపెట్టినటువంటి ఈ శుభ సందర్భంలో మా ముఖ్యమంత్రి కేసిఆర్ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా వైభవంగా నిర్వహించి ఈ పది సంవత్సరాలు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఆ దేవుని అనుగ్రహంలో ప్రజలందరు ప్రశాంతంగా వారి కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరానన్నారు.



## జగన్నథరథయాత్రకు మంత్రికి ఆహ్వానం

**ప్రభాతవార్త- హన్మకొండ:**

ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరులో నిర్వహించనున్న జగన్నాథ రథయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి రావాల్సిందిగా ఆహ్వానిస్తూ ఆ సంస్థ ప్రతినిధులు, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుని శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో కలిశారు. రథయాత్రకు సంబందించిన విషయాలను, ప్రాధాన్యాతను మంత్రికి వివరించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.



## దైవ స్వరూపంగా పూజించబడిన కవి శిల్పం..!

### చరిత్ర పరిశోధకుడు రెడ్డిరత్నాకర్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

దైవ స్వరూపంగా కవి శిల్పం పూజించబడిందని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తెలిపారు. వెయ్యి ఏళ్ల కిందటే కవులు సైతం విగ్రహ రూపంలో సామాన్య ప్రజలచే పూజలు అందకున్నారంటే నమ్మశక్యం కాదు... చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తన పరిశోధనలో ఒక కవిని దైవ స్వరూపంగా భావించి పూజించినట్లు తెలిపే శిల్పాన్ని శనివారం వెలుగులోకి తీసుకవచ్చారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో లక్ష్మీతండా వెళ్లే తోవకు కుడివైపున శిరస్సు ఖండించగా మొండెంతో ఉన్న శిల్పం ఉంది. ఆసీనుడై ఉన్న ఈ శిల్పం శైవమతానికి చెందిన కవిదిగా గుర్తించారు. కుడి చేతిలో ఘంటం, ఎడమచేతిలో తాళపత్రం ఉందని తెలిపారు. మెడలో విలువైన రాళ్లు పొదిగిన హారం, లింగం కాయ ధరించిన మరోహారం, జంధ్యం ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో 1160-1240ల మధ్యకాలంలో జీవించిన పాలకుర్కి సోమనాథుడు శైవమతాన్ని ప్రచారం చేశాడు. అతడి మరణానంతరం విగ్రహ రూపంలో పూజించ బడుతున్నట్లుగా పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి భావిస్తున్నారు. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలకేంద్రమైన ఘనపూర్‌లోని గణేపశ్వరాలయం గర్భగుడి ద్వారానికి కుడివైపున అర్ధవృత్తాకార మెట్టుకు కనిపిస్తుంది. సా.శ.1199-1260 మధ్యకాలంలో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిశీలించిన గణపతి దేవుడు సా.శ.1213లో ఈ కోటగుళ్లను నిర్మించాడు. కోటగుళ్లలోని కవి శిల్పానికి సైతం లింగం కాయ ధరించడం కనిపిస్తుందని తెలిపారు. ఈ శిల్పాలను బట్టి 12, 13శతాబ్దాలలో కవులకు ఎనలేని ప్రాధాన్యం లభించినట్లు తెలుస్తుందన్నారు. పురావస్తు శాఖ ఇబ్రహీంపూర్‌లోని కవి శిల్పాన్ని భద్రపరచాలని కోరారు.


వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి జిల్లా
భూపాలపల్లి టౌన్, కాళేశ్వరం, మహదేవ్‌పూర్

జనగామ జిల్లా
జాఫర్‌ఘడ్, స్టేషన్‌ఘన్‌పూర్, తరిగొప్పుల, దేవరుప్పల, నర్మెట, పాలకుర్తి రూరల్

మహబూబాబాద్ జిల్లా
తొర్రూరు టౌన్, దంతాలపల్లి, పెద్దవంగర

సంప్రదించాల్సిన చిరునామా

జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364